సాక్షి 24|7
విజయనగరం
ఆదివారం 13-8-2017



పోలీసులు పట్టుకున్న గంజాయి మూటలు

SUNDAY SPECIAL

# గిరిజన ఇలాకాల్లో గంజాయి వనాలు



- ఉత్తరాంధ్ర మన్యంలో భారీ స్థాయిలో సాగు
- ఏటా రూ.1000 కోట్ల టర్నోవర్
- దేశ, విదేశాలకు ఇక్కడ నుంచే ఎగుమతి
- ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న వ్యాపారులు
- రైల్వే స్టేషన్ వరకు ఖరీదైన కార్లలో రవాణా
- ప్రధాన రవాణా మార్గంగా విజయనగరం

**ముఖ్య మార్గాలు..**

- పాడేరు నుంచి కొత్తవలస మీదుగా విజయనగరం
- అరకు, పాడేరు నుంచి సింహాచలం మీదుగా విజయనగరం
- కొత్తవలస మీదుగా ఎస్.కోట నుంచి విజయనగరం
- ఒడిశా నుంచి సాలూరు సుంకీ మీదుగా కోరాపుట్‌కు..
- అరకు నుంచి బొడ్డవర మీదుగా ఎస్.కోటకు..

పచ్చని కొండలు.. చూడ చక్కని సెలయేళ్లతో ఆహ్లాదాన్ని పంచే ఉత్తరాంధ్ర గిరిజన ప్రాంతాలు గంజాయి సాగుకు ఆలవాలంగా మారాయి. కొద్ది రోజుల్లోనే రూ.లక్షలు సంపాదించవచ్చన్న ఆశను పెంచి ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు అడవి బిడ్డలతో గంజాయి వనాలు సాగుచేయిస్తున్నారు. ఖరీదైన కార్లు, వాహనాల్లో కోట్లాది రూపాయల విలువచేసే సరుకును ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. గిరిజన యువతను గంజాయి రవాణా ఉచ్చులోదించి జీవితాలను అంధకారంలోకి నెట్టేస్తున్నారు. ఇన్నాళ్లూ విశాఖ నుంచి పలు మార్గాల్లో సాగిపోయే గంజాయి రవాణాకు ఇప్పుడు విజయనగరం ప్రధాన కేంద్రంగా మారింది. మన్యంలో గంజాయి సాగు, రవాణా, వ్యాపారులు వినియోగించే దారులు, వ్యాపారంతీరుపై 'సాక్షి' ప్రత్యేక కథనం.



ఎస్.కోట మండలంలో మైదాన ప్రాంతంలో పండించి, ఆరబెట్టిన గంజాయి

2 లో



## నేనేమి చేశాను పాపం..!

మీరు కోరుకుంటేనే కడుపులో పడ్డాను. అమ్మ జోలపాట వినాలని, చేతి ముద్ద రుచి చూడాలని, నాన్న చేతిని పట్టుకుని నడవాలని ఆశ పడ్డాను. అమ్మ కడుపులోంచి ఎప్పుడు బయటకు వస్తానా అని ఎదురు చూశాను. నేనేమి చేశాను 'పాప'ం..! నెలలు నిండక ముందే ఆయువును తుంచేశారు.. ఆశలన్నీ ఛిదిమేశారు. బ్యాహ్య ప్రపంచాన్ని చూపకుండానే అనంతలోకాలకు పంపించేశారు. అమ్మతనం.. నాన్న కమ్మదనాన్ని పంటి బిగువున నలిపేశారంటూ ఓ శిశువు మృత్యుఘోష చూపరులను కలచివేసింది. పట్టణంలోని ఓరిగంటివారి వీధి ఎస్సీ బాలికల హాస్టల్‌కు ఆనుకుని ఉన్న ప్రహరీ పక్కన ముళ్లపొదల మాటున శనివారం సాయంత్రం ఓ ఆడ శిశువు దర్శనమిచ్చింది. అప్పుడే పుట్టినట్లు ఉన్న బిడ్డను చూసి స్థానికులు చలించిపోయారు. బిడ్డ చనిపోయి ఉండడంతో అయ్యో అంటూ నిట్టూర్చారు. ఎవరో తెచ్చి బిడ్డను పడేసి ఉంటారని అనుమానిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. టూటౌన్ సీఐ ఇ.నర్సింగమూర్తి ఘటనా స్థలానికి చేరుకుని శిశువును ఖననం చేయించారు.

– విజయనగరం పూల్‌బాగ్

భారీగా గంజాయి స్వాధీనం 3లో

## మృత్యు మలేరియా..!

- నంద గ్రామంలో మలేరియా పంజా
- పదిరోజుల్లో ఐదుగురి మృతి
- భయాందోళనలో 'గిరి'జనం

సాలూరు(మక్కువ):

మక్కువ మండలంలోని నంద గిరిజన గ్రామంపై మలేరియా పంజా విసిరింది. పది రోజుల్లో ఆరుగురి ప్రాణాలను కాటేసింది. కళ్లముందే జ్వరాలతో మృత్యువాత పడుతుండడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. ఈ నెల 3న తాడంగి శిరీష అనే 9 నెలల పాప జ్వరంతో మృతి చెందింది. రెండు రోజుల

- మిగతా 2వపేజీలో ▶



జిల్లా మలేరియా నిర్మూలన అధికారికి గోడు వినిపిస్తున్న నంద గ్రామస్తులు

# గిరిజన ఇలాకాలో గంజాయి వనాలు


పచ్చని కొండల నడుమ గంజాయి సాగు ఇలా...

సాక్షి ప్రతినిధి, విజయనగరం:

కొండ ఉత్పత్తులే ఆధారంగా జీవించే గిరిజనులు.. ఇప్పుడు గంజాయి వనాలు సాగుచేస్తున్నారు. వ్యాపారుల మాయమాటలను నమ్మి గంజాయి ఉచ్చులోచిక్కుకుంటున్నారు. జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. పదేళ్ల కిందట ఆంధ్ర, ఒడిశా రాష్ట్రాల సరిహద్దు గ్రామాలకే పరిమితమైన గంజాయిసాగు ఇప్పుడు జిల్లాలోనూ విస్తరించింది. విశాఖ జిల్లా అరకు, అనంతగిరి, డుంబ్రిగూడ, పాడేరు మండలాల్లోని కోరాపల్లి, లువ్వాసింగి, పాలమామడి, వంజరి, గెమ్మెలి, గడుతూరు, సొలభం, వంతాల, పెదలోచలి, కుంబిడిసింగి, కె.కోడాపల్లి, భీరం, సింగర్భ, నుర్మతి, బొయితిలి, కిల్లంకోట పంచాయతీ శివారు గ్రామాల్లో కొండవాలు, పంట భూముల్లో గంజాయి సాగు జరుగుతోంది. సీలేరు దిగువన, జీకే వీధి, చింతపల్లి పరిసరాల్లో ఎక్కువగా గంజాయి సాగవుతున్నట్టు సమాచారం. ఇప్పుడిది విజయనగరంలోనూ అడుగుపెట్టింది. పట్టుబడితే ఫైన్, లేదంటే తక్కువ కాలంలో లక్షలు సంపాదిచ్చొచ్చు అన్న ఆలోచనతో గంజాయిని మైదాన గ్రామాల్లోనూ పండిస్తున్నారు. ఇటీవల ఎస్.కోట మండలంలో కొన్ని మైదాన గ్రామాల్లో గంజాయి మొక్కలు దర్శనమిస్తున్నాయి. ఇప్పటికే కొందరు ఇలా సేకరించిన గంజాయిని ఎండబెట్టి నిలవ్వచేస్తున్నారు.

## తెలంగాణ నుంచి తెచ్చుకున్న సాగు..

ఇరవై ఏళ్ల కిందటి వరకూ ఉత్తరాంధ్రలోని విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలతో పాటు తూర్పు గోదావరి జిల్లా ఏజెన్సీలో సంప్రదాయ పోడు వ్యవసాయం ఉండేది. కొండవాలు ప్రాంతాల్లో వరి, పూలు, కూరగాయలు వంటివి పండిస్తూ గిరిజనులు ఆహారాన్ని సమకూర్చుకునేవారు. అప్పట్లో వరంగల్, నల్గొండ జిల్లాల్లో లంబాడా తెగ గిరిజనులు సంప్రదాయ వ్యవసాయాన్ని వదిలి గంజాయి సాగును ప్రారంభించారు. 2004 ప్రాంతంలో మావోయిస్టులు ఏఓబీ ఏజెన్సీ గ్రామాల నుంచి ఒడిశా, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాలకు వెళ్లిపోయారు. దీంతో తమిళనాడుకు చెందిన వ్యాపారులు ఈ ప్రాంతాన్ని గంజాయి సాగుకు అనువుగా మార్చుకోవడం ప్రారంభించారు.

### పెట్టుబడి వారిదే...

తెలంగాణ జిల్లాలను ఆదర్శంగా తీసుకుని గంజాయి వ్యాపారులు అక్కడి నుంచి విత్తనాలు తీసుకువచ్చి ఇక్కడి గిరిజనులకు ఇవ్వడం ప్రారంభించారు. సాగుకు అవసరమైన ఖర్చులు, కూలీలకు డబ్బులు, ఎరువులు, ప్యాకింగ్ చార్జీలు అన్నిటికీ వారే పెట్టుబడి పెడతారు. పంట పండించాక వారే కొనుగోలు చేస్తున్నారు. ఇలా క్రమంగా గంజాయి సాగుకు గిరిజనులు అలవాటుపడేలా చేశారు.

### ఏజెంట్లే కీలకం..

ప్యాకింగ్ చేసిన గంజాయి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏజెంట్లు కీలకం. గంజాయి కొనుగోలుకు అవసరమైన సొమ్ము, ఏజెంటు ఖర్చులు పోను వచ్చిన లాభంలో 20 నుంచి 30 శాతం సొమ్మును ఏజెంట్లకు ముట్టచెప్పే విధంగా స్మగ్లర్లు ఏజెంట్లను నియమిస్తున్నారు. శీలవతి (నెం:1 రకం), గింజ గంజాయి వంటి రకాలను సాగుదారుల నుంచి ఏజెంట్లు తక్కువ ధరలకు కొనుగోలు చేస్తారు. 2 కిలోల ప్యాక్ సుమారు రూ.1000 నుంచి 1200 వరకు ఉంది. దానిని 25 కిలోల చొప్పున గోనె సంచిలో మూటలుగా ఏర్పాటు చేసి వాహనాలు, మోతబరువుతో రవాణాకు సిద్ధం చేసే బాధ్యత ఏజెంట్లదే. మూటలు తరలించటానికి 25 కిలోల బరువు సంచెకు సుమారు రూ.3 వేలు నుంచి రూ.3,500 వరకూ వారికి వ్యాపారులు ముట్టచెబుతారు.

### అడ్డుకోవాల్సిన వారే..

స్మగ్లర్ల మధ్య భేదాభిప్రాయాల వల్ల వారు పోలీసులకు సమాచారం ఇస్తున్నారు. అలా వచ్చిన సమాచారంతోనే సాగు భూముల్లో గంజాయి పంటలను అప్పుడప్పుడూ పోలీసులు ధ్వసం చేసి దగ్ధం చేస్తున్నారు. అది కూడా ఏడాదికి రెండు మూడు సార్లు మాత్రమే. రవాణా చేస్తుండగా పోలీస్‌లు, ఎక్సైజ్ పోలీస్‌లకు పట్టుబడిన గంజాయి మూటలను ఏమి చేస్తారనేది అందరికీ అంతుపట్టని ప్రశ్న. పట్టుకున్న గంజాయిని కోర్టు ఆదేశాలు మేరకు దగ్ధం చేయాలి. అంతవరకు స్టేషనల్లో భద్రపర్చాల్సి ఉంటుంది. పట్టుబడిన గంజాయి భద్రంగా ఉందా?లేదా? అనేదానిపై ఎలాంటి ఆడిట్ జరగడం లేదు. దీంతో ఆ గంజాయిని పక్కదారి పట్టించి అధికారులు సొమ్ములు గడిస్తున్నట్టు సమాచారం.

### గిరిజనుల జీవితాలతో ఆటలు...

కొందరు ఈ వ్యాపారం కోసం ఆయా రాష్ట్రాల్లో కార్యకలాపాలు సాగిస్తుంటే, మరికొందరు ఓ అడుగు ముందుకు వేసి ఆదివాసీ యువతులను పెళ్లి చేసుకుని ఇక్కడే నివాసం ఏర్పరచుకుంటున్నారు. గిరిజనులకు భారీ ఆశలు చూపిస్తున్నారు. వారి జీవన విధానాన్ని మార్చేస్తున్నారు. ఇంత వరకూ గంజాయి తరలించే వాహన డ్రైవర్లు, అమాయక గిరిజనులనే పట్టుకుంటున్నారు. వారికి సరుకు తీసుకువెళ్లి చెప్పిన చోట అప్పగించడం తప్ప మరేమీ తెలియడం లేదు. గంజాయి స్మగ్లింగ్ చైన్ ప్రధాన సూత్రదారుల్లో ఒక్కరు కూడా దొరకడం లేదు.

## ఖరీదు ఎక్కువే..

గంజాయిని హుట్కా, సిగరెట్లలో వినియోగిస్తున్నారు. కొన్ని ఔషధాల తయారీకి కూడా గంజాయిని వాడుతున్నారు. మన జిల్లాలోని పలు పండగల్లో పూజకు గంజాయి తప్పనిసరి. పది కేజీలకు ఒక బస్తా చొప్పున ప్యాక్ చేస్తున్నారు. ఒక్కో బస్తా ఖరీదు రకాన్ని బట్టి రూ.5 వేల నుంచి రూ.16 వేల వరకూ ఉంటోంది.

## తెలివిగా స్మగ్లింగ్..

గంజాయిని ఖరీదైన కార్లు, ఆటో రిక్షాలు, టూ వీలర్లు, బస్సులు, లారీల్లోనూ, చింతపల్లిలో సీలేరు రివర్, ముంచింగ్‌పుట్టులో మాచ్‌ఖండ్ నది ద్వారా తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, ముంబై, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్ వంటి రాష్ట్రాలకు, అక్కడి నుంచి విదేశాలకు స్మగ్లింగ్ చేస్తున్నారు. దీని కోసం గిరిజనులు, యువత, విద్యార్థుల సహకారం తీసుకుంటున్నారు. వాహనాల్లో గంజాయి రవాణాకు ప్రత్యేక మార్పులు చేస్తున్నారు. అందుకోసం తూర్పుగోదావరి జిల్లాలో ఓ పరిశ్రమ కూడా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సరుకు తరలించే వాహనానికి ముందు వెనుక దిచక్రవాహనంలో ఫాలో అవుతూ పోలీసుల అలికిడి ఉంటే వెంటనే సమాచారం చేరవేసుకునే ఎస్కార్ట్ వ్యవస్థ కూడా ఉంది. దీంతో ఎప్పటికప్పుడు దారులు మారుస్తూ రవాణా సాగిపోతుంటుంది.


చిన్న చిన్న ప్యాకెట్లలో ఇలా..

## ఒడిశా వయా విజయనగరం..

ఒడిశా రాష్ట్రం నుంచి గంజాయి అక్రమ రవాణాకు ఆంధ్రా–ఒడిశా జాతీయ రహదారి మార్గాన్ని అక్రమార్కులు ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఒడిశా రాష్టంలోని ఏజన్సీలో సాగవుతోన్న గంజాయిని ఆంధ్రా సరిహద్దులోని విజయనగరం జిల్లా పాచిపెంట మండలంలోని పి.కోనవలస చెక్‌పోస్టును దాటించి శ్రీకాకుళం జిల్లా మీదుగా మరలా ఒడిశాలోని బరంపురం తరలిస్తున్నారు. కార్లు, ఆటోలు వంటి వాహనాల్లో కాకుండా ఆర్టీసీ బస్సుల్లో సైతం రవాణా చేస్తున్నారు. ఈ చెక్‌పోస్టు వద్ద గడచిన పదేళ్లగా ఒక్కసారి కూడా అక్రమరవాణా కేసు కూడా నమోదు కాకపోవడం గమనార్హం. జిల్లా పరిధిలోని విశాఖ–అరుకు రోడ్డులో బొడ్డవరలో ఉన్న చెక్‌పోస్ట్ అక్రమ వ్యాపారాలకు అడ్డాగా మారుతోంది. అరుకు, అనంతగిరి, పాడేరు, డుంబ్రిగూడ మండలాల నుంచి వచ్చే వాహనాలు బొడ్డవర చెక్‌పోస్ట్ దాటి జిల్లాలోకి రావాలి. అలాంటి కీలకమైన చెక్‌పోస్టను ఎత్తేయడం వ్యాపారులకు కలిసోస్తోంది.

# మృత్యు మలేరియా..!

▶ మొదటి పేజీ తరువాయి


వ్యవధిలోనే (ఈ నెల 5న) ఆమె మేనమామ మచ్చ సత్తిరాజు అనే 23 ఏళ్ల యువకుడు సైతం జ్వరంతోనే ప్రాణాలు కోల్పోయాడు. ఈ నెల 6న సీదరపు బంగారయ్య (63), 8న బిడ్డిక సోమయ్య(65), శుక్రవారం బిడ్డిక నారాయణరావు అనే 24 ఏళ్ల యువకుడు జ్వరం బారినపడి ప్రాణాలు పోగొట్టుకున్నాడు.

### ఆలస్యంగా వెలుగులోకి..

గ్రామంలో వరుసగా మలేరియా జ్వరాలతో మరణాలు సంభవిస్తున్నా బాహ్య ప్రపంచానికి తెలియకపోవడం గమనార్హం. జ్వర పీడితులు సంచి వైద్యుల సేవలకే పరిమితమయ్యారు. ప్రాణాలు కోల్పోతున్నా ఆస్పత్రులను ఆశ్రయించకపోవడంతో జ్వరాల తీవ్రత పెరిగింది. విషయం జిల్లా అధికారులకు శనివారం తెలియడంతో ఏజేసీ నాగేశ్వరరావు, జిల్లా మలేరియా అధికారి రవికుమార్, డిప్యూటీ డీఎంహెచ్ఓ చామంతి, తహసీల్దార్ రామారావు, మలేరియా సబ్ యూనిట్ అధికారి సంగమేశ్వరరావు, ఇతర వైద్య సిబ్బంది గ్రామాన్ని సందర్శించారు. మరణాలపై ఆరా తీశారు.

### జ్వరంతోనే...

ఇదిలావుండగా వరుస మరణాలకు జ్వరాలే కారణమని గిరిజనులు చెబుతుండగా, బిడ్డిక సోమయ్య మృతికి కారణం జ్వరం కాదని, వాంతులు, విరేచనాలతో పాటు ఫిట్స్‌తో చనిపోయాడని వైద్య సిబ్బంది చెబుతున్నారు. శుక్రవారం మరణించిన బిడ్డిక నారాయణరావు గుండె జబ్బుతో బాధపడుతున్నారని, దీనివల్లే చనిపోయినట్టు నిర్ధారించారు. అయితే, ఆయన భార్య, కుటుంబ సభ్యులు మాత్రం జ్వరంతోనే చనిపోయాడంటూ మందుల రశీదులను చూపిస్తున్నారు. గ్రామంలో నిర్వహించిన వైద్యశిబిరంలో నలుగురు జ్వరపీడితులను గుర్తించారు.


బిడ్డిక రాజారావు (ఫైల్)


బిడ్డిక పోలయ్య (ఫైల్)

### జోరుగా 'దెయ్యం' ప్రచారం..

గ్రామంలో రాత్రివేళ దెయ్యం తిరుగుతోందని, అందుకే గ్రామస్తులు అస్వస్థతకు గురవుతున్నారంటూ గిరిజనులు భయాందోళన వ్యక్తంచేయడం గమనార్హం. గ్రామంలో యువకులు సైతం మూఢనమ్మకాలనే నమ్ముతుండడం విశేషం. గడచిన నెల రోజులుగా రాత్రి 7 గంటలు దాటితే ఇళ్ల నుంచి బయటకు వెళ్లడం లేదని, పనులపై వేరే ఊరు వెళ్లినా ఈ లోగానే గ్రామం చేరుతున్నామని చెబుతున్నారు.

# గోల్ కొట్టిన విజయనగరం

● ముగిసిన రాష్ట్ర స్థాయి ఉమెన్ ఫుట్‌బాల్ పోటీలు

**చీరాల రూరల్:** పంద్రాగస్టు పురస్కరించుకుని జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్అండ్ఆర్‌పీఎం బాలుర ఉన్న త పాఠశాల క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి ఉమెన్ ఫుట్ బాల్ పోటీలు నిర్వహించారు. విజయనగరం జిల్లా జట్టు ప్రథమ, చిత్తూరు ద్వితీయ, ప్రకాశం జట్టు తృతీయ స్థానాల్లో నిలిచా యి. పోటీల్లో గెలుపొందిన క్రీడా జట్లకు డీఎస్పీ డాక్టర్ ప్రేమ్‌కాజల్ కప్పులు, షీల్డులు, నగదు బహుమతులు అందించారు. జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ గొర్రెముచ్చు ప్రసన్నకుమార్ (చిన్ని) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉమెన్ ఫుట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ రాజేంద్ర, బీచ్ ఫుట్‌బాల్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ అప్పారావు, రిటైర్డ్ డీఎస్‌డీఓ బెన్నిబాబు, పీఈటీలు సాల్మర్ రాజు, సుందరరామిరెడ్డిలు పోటీలను పర్యవేక్షించారు. జాతీయ క్రీడాకారుడు రత్నరాజు పాల్గొన్నారు.


ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు షీల్డు అందిస్తున్న డీఎస్పీ డాక్టర్ ప్రేమ్‌కాజల్

# అవయవదానంపై అవగాహన సదస్సు నేడు

**విజయనగరం మున్సిపాలిటీ:** అవయవదానంపై ప్రజలను చైతన్యవంతులను చేయడంలో భాగంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తున్న అవగాహన సదస్సును విజయవంతం చేయాలని క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ డీవీ శ్రీకాంత్ కోరారు. శనివారం స్థానిక కొత్త అగ్రహారంలో గల రోటరీ సామాజిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈనెల 13న ప్రపంచ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్‌లో అవగాహన సదస్సు నిర్వహించిన అనంతరం భారీ ర్యాలీ చేపడతామన్నారు. ముఖ్యవక్తగా డాక్టర్ పీవీ శివరాం హాజరై అవయవదానం విశిష్టతను వివరిస్తారని తెలిపారు. అనంతరం నిర్వహించే ర్యాలీని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు ప్రారంభిస్తారని , కార్యక్రమాల్లో పట్టణ ప్రజలు పాల్గొనాలని కోరారు. సమావేశంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, విమల్ కిషోర్‌రాఠి, అప్పారావుదొర, వీవీ కాశీవిశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ డీవీ శ్రీకాంత్

# భారీగా గంజాయి స్వాధీనం

● వేర్వేరు చోట్ల రూ. 60 లక్షల విలువైన గంజాయిని పట్టుకున్న పోలీసులు


విజయనగరం టౌన్: గంజాయి ప్యాకెట్లతో పాటు నిందితులను చూపిస్తున్న పోలీసులు

**విజయనగరం టౌన్:**

జిల్లాలో గంజాయి రవాణా జోరందుకుంటోంది. ముందస్తు సమాచారంతోనో.. వాహన తనిఖీల్లో భాగంగానో మొత్తానికి పోలీసులు పలుమార్లు గంజాయిని పట్టుకుని నిందితులపై కేసులు నమోదు చేస్తున్నా ఫలితం లేకపోతోంది. తాజాగా శనివారం జిల్లాలోని రెండు చోట్ల పోలీసులు సుమారు 60 లక్షల రూపాయల విలువైన గంజాయిని పట్టుకున్నారు. పట్టణ డీఎస్పీ ఏవీ రమణ తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని కేఎల్ పురం సమీపంలో గంజాయి లోడ్‌తో వెళ్తున్న లారీని వన్‌టౌన్ సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సిబ్బంది పట్టుకున్నారు. ఈ సందర్భంగా సుమారు 206 ప్యాకెట్ల గంజాయిని (ఒక్కో ప్యాకెట్‌లో రెండు కిలోలు చొప్పున గంజాయి ఉంటుంది) పోలీసులు సీజ్ చేయడంతో పాటు వాహన డ్రైవర్ అవుతా శివశంకరరెడ్డి (గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కొలనుకొండ), క్లీనర్ తురక దుర్గారావు(విశాఖ)తో పాటు విశాఖ ధారకొండ పంచాయతీ జీకే వీధికి చెందిన కె. చిన్నారావును అదుపులోకి తీసుకున్నారు. అలాగే లారీ యజమాని ఇమ్మినేని శంకరరావు (విజయవాడ భవానీపురం), లారీ అద్దెకు తీసుకున్న మైనేని సీతారామయ్యలను (గుంటూరు జిల్లా పెనమలూరు) త్వరలో అరెస్ట్ చేసి నిందితులందరిపై కేసు నమోదు చేస్తామని డీఎస్పీ ఏవీ రమణ తెలిపారు. కార్యక్రమంలో సీఐ చంద్రశేఖర్, ఎస్సై జీఏవీ రమణ, సిబ్బంది ఉన్నారు.


గంట్యాడ : పట్టుబడిన గంజాయి బస్తాలు

**గంట్యాడలో రూ. 50 లక్షల విలువైన సరుకు..**

**గంట్యాడ:** కొద్ది రోజులుగా విశాఖ జిల్లా అరుకు, అనంతగిరి మండలాల నుంచి విజయనగరం జిల్లా ఎస్.కోట, గంట్యాడ మండలాల మీదుగా గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న గంజాయి రవాణా గుట్టు రట్టయింది. నరవ సమీపంలో శనివారం వేకువజామున మూడు గంటల సమయంలో బొలేరో వాహనంలో (ఏపీ 31టీజీ 7415) తరలిస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి సీఐ లక్ష్మణరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బొడ్డవర ఫారెస్ట్ చెక్‌పోస్టు బొలేరో వాహనం ఆపకుండా వెళ్లిపోవడంతో అనుమానం వచ్చిన సిబ్బంది వెంటనే గంట్యాడ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు స్టేషన్ ముందు తనిఖీలు చేపడుతుండగా, బొలేరో వాహనం అక్కడ కూడా ఆపకుండా వెళ్లిపోవడంతో పోలీసులు ఆ వాహనాన్ని వెంబడించారు. నరవ సమీపంలో కల్వర్టులు నిర్మిస్తుండడంతో నిందితులు వాహనాన్ని అక్కడే వదిలేసి పరారయ్యారు. పట్టుబడిన వాహనంలో 32 బస్తాల గంజాయి బస్తాలున్నాయి. వీటి విలువ సుమారు 50 లక్షల రూపాయలు ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. బొలేరో వాహనం చిలకలగెడ్డ పంచాయతీ ఎగువపూడి గ్రామానికి చెందిన జన్ని అప్పారావుదిగా గుర్తించామన్నారు. అలాగే బొడ్డవరకు చెందిన రౌతు సూరిదేముడును నిందితుడిగా అనుమానించి వారి కుటుంబ సభ్యులను విచారిస్తున్నట్లు ఎస్సై పి. నారాయణరావు, రూరల్ ఎస్సై అప్పలనాయుడు తెలిపారు.

## టేకు దుంగల పట్టివేత


అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్న ఆటో


**శృంగవరపుకోట రూరల్:** ఎస్.కోట మండలం కిల్తంపాలెం పంచాయతీ గౌరీపురం వద్ద బొడ్డవర నుంచి ఎస్.కోట వైపు ఆటోలో అక్రమంగా తరలిస్తున్న ఏడు ప్లాంటేషన్ టేకు దుంగలను అనంతగిరి అటవీశాఖ అధికారులు శుక్రవారం రాత్రి పట్టుకున్నారు. దీనికి సంబంధించి అనంతగిరి అటవీ సెక్షన్ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ, కొంతకాలంగా అనంతగిరి అటవీ సెక్షన్ పరిధిలోని ప్లాంటేషన్ టేకు చెట్లు మాయమవుతున్నాయని, దీనిపై తమ రేంజ్‌కు చెందిన గార్డులతో నిఘా పెట్టామని తెలిపారు. కొద్దిరోజుల కిందట కారులో అక్రమంగా తరలిస్తున్న టేకు దుంగలను స్వాధీనం చేసుకోగా.. శుక్రవారం రాత్రి ఆటోలో తరలిస్తున్న టేకు దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. టేకు దుంగలతో పాటు ఆటోను చిలకలగెడ్డ వద్ద గల అటవీశాఖ డిపోకు తరలించామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

**సాలూరురూరల్ (పాచిపెంట):** మండలంలోని ఎగువగొట్టూరు సమీపంలో పేడు ఘాట్ వద్ద బైక్ బోల్తాపడిన ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఎస్సై ఎ. సన్యాసినాయుడు తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. సాలూరు పట్టణంలోని బంగారమ్మకాలనీకి చెందిన పాలవలస సత్యనారాయణ (34) బైక్‌పై ఊరూరా తిరుగుతూ ప్లాస్టిక్ వస్తువులు విక్రయిస్తుంటాడు. ఎప్పటిలాగే వేటగానివలస, అరుకు రోడ్డు సమీప గ్రామాలకు శనివారం వెళ్లి తిరుగు ప్రయాణంలో ఎగువ గొట్టూరు పేడు ఘాట్ రోడ్డు దిగుతుండగా, బైక్ అదుపు తప్పి పడిపోయింది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య పార్వతి, ఇద్దరు పిల్లలు జగదీష్, అక్షయ్‌కుమార్ ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భవిష్యం



**మేషం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆకస్మిక ధనలాభం. ప్రముఖులతో పరిచయాలు. సన్మానయోగం. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

**వృషభం:** పనుల్లో అవాంతరాలు. రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

**మిథునం:** దూరపు బంధువుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

**కర్కాటకం:** ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వస్తు లాభాలు. పాతబాకీలు వసూలవుతాయి. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

**సింహం:** ఆదాయానికి మించిన ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవచింతన. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు.

**కన్య:** ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్యభంగం. శ్రమాధిక్యం. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలలో ఒడిదుడుకులు. ఉద్యోగమార్పులు.

**తుల:** వ్యవహారాలలో విజయం. ఆప్తుల కలయిక. విందువినోదాలు. ఆర్థిక వ్యవహారాలలో పురోగతి. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి.

**వృశ్చికం:** ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. విలువైన సమాచారం. శుభకార్యాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

**ధనుస్సు:** రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

**మకరం:** ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. ఖర్చులు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

**కుంభం:** కొత్త విషయాలు తెలుస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. విందువినోదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.

**మీనం:** మిత్రులతో విభేదాలు. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

# సేవలు

| సోమవారం | మంగళవారం | బుధవారం | గురువారం | శుక్రవారం | శనివారం | ఆదివారం |
|---|---|---|---|---|---|---|
| సంస్కృతి | రైల్వే | ప్రజావసరాలు | మనకోసం | లైఫ్ స్టైల్ | షాపింగ్ | రవాణా |

## దూర ప్రాంతాలకు ఆర్టీసీ సర్వీసుల టైమింగ్స్

**విజయనగరం అర్బన్:** స్థానిక ఆర్టీసీ బస్‌కాంప్లెక్స్ నుంచి దూరప్రాంతాలకు వెళ్లే పలు సర్వీసుల తాజా టైమింగ్స్‌ను నార్త్‌ఈస్ట్ కోస్టు ఆధికారులు ప్రకటించారు. ప్రయాణికుల సౌకర్యార్థం టైమింగ్స్‌ను సవరించి విడుదల చేశామని అధికారులు పేర్కొన్నారు. దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు రిజర్వేషన్‌ను చేసుకునే విధంగా ఆన్‌లైన్ సేవలను విస్తరించామని తెలిపారు. పూర్తి వివరాల కోసం 08922–225333 ఫోన్‌కు సంప్రదించాల ని సూచించారు. విజయనగరం పట్టణం మీదుగా నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సు సర్వీసుల టైమింగ్స్ ఇలా ఉన్నాయి.

- **హైదరాబాద్:** మధ్యాహ్నం 3.15 గంటలకు
- **విజయవాడ:** ఉదయం 6.15, 6.45, 7.15, 8.30, 9.30, 10.30 గంటలకు, మధ్యాహ్నం 12.15, 12.30, 01.15 గంటలకు, 04.30, 05.15, రాత్రి 08.15, 10.30 గంటలకు అర్ధరాత్రి 12.15 గంటలకు,
- **భద్రాచలం:** ఉదయం 05.30 గంటలకు.
- **రాజమండ్రి:** ఉదయం 06.00 గంటలకు, 07.00 గంటలకు, మధ్యాహ్నం 12.15 గంటలకు, మధ్యాహ్నం 02.00 గంటలకు, రాత్రి 07.30 గంటలకు.
- **కాకినాడ:** ఉదయం 08.15 గంటలకు, 08.45 గంటలకు, 09.30 గంటలకు, 10.45 గంటలకు, మధ్యాహ్నం 02.30 గంటలకు, రాత్రి 09.45 గంటలకు.
- **రావులపాలెం:** ఉదయం 09.30 గంటలకు.
- **రామచంద్రాపురం:** ఉదయం 05.00, మధ్యాహ్నం 1.00 గంటలకు.
- **నవరంగపూర్:** ఉదయం 5.00 గంటలకు, 6.00 గంటలకు, 10.15 గంటలకు.
- **జగదల్‌పూర్:** ఉదయం 7.30 గంటలకు, మధ్యాహ్నం 12.00 గంటలకు.
- **జైపూర్:** ఉదయం 8.30 గంటలకు, మధ్యాహ్నం 1.00 గంటకు, 02.30,గంటలకు, సాయంత్రం 6.00 గంటలకు.
- **దమన్‌జోడి:** ఉదయం 9.15 గంటలకు, మధ్యాహ్నం 3.15 గంటలకు.

## విశాఖ విమానాశ్రయం నుంచి విమానవేళలు...

| విమానం | | రాక | బయలుదేరువేళ | వారం |
|---|---|---|---|---|
| ఎయిర్ ఆసియా | బెంగుళూరు–విశాఖ–బెంగుళూరు | 07.40 | 08.05 | రోజూ |
| ఇండిగో | ఢిల్లీ–విశాఖ–హైదరాబాదు/ముంబయ్ | 07.50 | 08.20 | రోజూ |
| ఎయిర్ ఇండియా | దుబాయ్/హైదరాబాదు–విశాఖ–ఢిల్లీ | 08.00 | 08.50 | రోజూ |
| ఎయిర్‌కోస్తా | చెన్నై/హైదరాబాదు–విశాఖ–బెంగుళూరు/జైపూర్ | 08.20 | 08.40 | రోజూ |
| ఇండిగో | చెన్నై–విశాఖ–భువనేశ్వర్/కోల్‌కతా | 08.25 | 08.55 | రోజూ |
| స్పైస్‌జెట్ | ముంబయ్/హైదరాబాదు–విశాఖ–హైదరాబాదు | 08.25 | 08.50 | రోజూ |
| ఎయిర్‌ఇండియా | ఢిల్లీ–విశాఖ–పోర్టుబ్లెయిర్ | 09.15 | 09.55 | ఆది,బుధ |
| ఎయిర్‌కోస్తా | బెంగుళూరు–విశాఖ–హైదరాబాదు/చెన్నై | 12.35 | 13.00 | రోజూ |
| ఇండిగో | ముంబయ్/హైదరాబాదు–విశాఖ–హైదరాబాదు/ముంబయ్ | 12.30 | 13.05 | రోజూ |
| ఇండిగో | బెంగుళూరు–విశాఖ–బెంగుళూరు | 12.50 | 13.20 | సోమ,మంగళ, గురు,శని |
| ఎయిర్‌కోస్తా | తిరుపతి–విశాఖ–తిరుపతి | 4.00 | 14.20 | రోజూ |
| ఎయిర్‌ఇండియా | ముంబయ్/రాయ్‌పూర్–విశాఖ–ముంబయ్ | 14.00 | 14.40 | రోజూ |
| ఇండిగో | కోల్‌కతా/భువనేశ్వర్–విశాఖ–చెన్నై | 14.20 | 14.45 | రోజూ |
| స్పైస్‌జెట్ | చెన్నై/బెంగుళూరు–విశాఖ–బెంగుళూరు/కొచిన్ | 15.50 | 16.20 | ఆది,మంగళ, బుధ,గురు,శుక్ర,శని |
| ఇండిగో | భువనేశ్వర్–విశాఖ–భువనేశ్వర్ | 14.45 | 15.15 | ఆది, బుధ, శుక్ర |
| ఎయిర్‌ఇండియా | పోర్టుబ్లెయిర్–విశాఖ–ఢిల్లీ | 15.05 | 15.50 | ఆది, బుధ |
| ఇండిగో | ఢిల్లీ/హైదరాబాదు–విశాఖ–హైదరాబాదు/ఢిల్లీ | 16.20 | 16.50 | రోజూ |
| ఎయిర్‌ఇండియా | ఢిల్లీ–విశాఖ–హైదరాబాదు/దుబాయ్ | 17.10 | 18.10 | రోజూ |
| ఇండిగో | హైదరాబాదు–విశాఖ–ఢిల్లీ | 18.00 | 18.30 | రోజూ |

## రామతీర్థం ఆలయ సమాచారం



**రామతీర్థం ఆలయంలో స్వామి వారి పూజలు, దర్శన వివరాలు.. ప్రతిరోజూ వేకువజామున ఐదు గంటలకు ఆలయం తెరిచి 6.30 గంటల వరకు సుప్రభాతం, తీర్థబిందె, శుద్ధి, తిరువారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం 6.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, మంగళాశాసనం కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం 11.30 గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు సీతారాముల నిత్యకల్యాణం జరుగుతుంది. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం ఉంటుంది. మధ్యాహ్నం 12.15 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు రాత్రిభోగం, మంగళాశాసనం, పవళింపుసేవ కార్యక్రమాలుంటాయి.**

**- నెల్లిమర్ల**

## విజయనగరం వాతావరణం

| గరిష్టం | కనిష్టం |
|---|---|
| 33.0° | 26.8° |

**నేడు :** ఓ మోస్తరు వానపడవచ్చు. తేలికపాటి గాలులు వీయవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం, మధ్యాహ్నం, వేడిగా ఉండవచ్చు. గరిష్టం 32డి. కనిష్టం: 27డి.

**రేపు :** చిరుజల్లులు కురవొచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం, మధ్యాహ్నం రాత్రి వేడిగా ఉండవచ్చు.
గరిష్టం 32 డి. కనిష్టం: 26డి.

**మంగళవారం:** చిరుజల్లులతో కూడిన ఓ మోస్తరు వాన పడవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం, మధ్యాహ్నం వేడిగా ఉండవచ్చు.
గరిష్టం: 31డి. కనిష్టం:25డి.

## ఆస్పత్రి ఫోన్ నంబర్లు

| ఆస్పత్రి పేరు | ఫోన్ నంబరు |
|---|---|
| సాయి ఆస్పత్రి | 9441936550 |
| వెంకటరామ ఆస్పత్రి | 08922-236759 |
| సిటిస్కాన్ డయోగ్నోస్టిక్స్ | 08922-222022 |
| వెంకటాద్రి ఆస్పత్రి | 9440018606 |
| సాయి రమ్య ఆస్పత్రి | 9440120277 |
| వెంకటపద్మ ఆస్పత్రి | 7702612346 |

## చికెన్ ధరలు (బ్రాయిలర్)

| లైవ్ | డ్రెస్డ్(విత్‌స్కిన్) | స్కిన్‌లెస్ |
|---|---|---|
| రూ. 87 | రూ. 144 | రూ. 154 |

## కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100)


| | |
|---|---|
| విశాఖపట్నం | 357–00 |
| విజయనగరం | 361–00 |
| శ్రీకాకుళం | 361–00 |

## బులియన్

విశాఖపట్నం

| | |
|---|---|
| బంగారం (24సి. 10గ్రా) | 30,200 |
| బంగారం (22సి. 10గ్రా) | 27,780 |
| వెండి కిలో | 40,500 |

## సింహాచలం సమాచారం



- ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ,
- 5 గంటలకు ఆరాధన
- ఉదయం 7 నుంచి దర్శనాలుప్రారంభం
- ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం(దర్శనాలు నిలుపుదల)
- మధ్యాహ్నం 12.15 నుంచి 2.30 వరకు దర్శనాలు
- మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు విరామం
- మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 వరకు దర్శనాలు
- రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన
- రాత్రి 8.30 నుంచి 9 వరకు దర్శనాలు

**గమనిక :** రోజూ ఉదయం సుప్రభాత సేవలో పాల్గొనే భక్తులు రూ.100 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. ఉదయం, రాత్రి జరిగే ఆరాధన సేవల్లో పాల్గొనే భక్తులు రూ.200 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు.

- అంతరాలయంలో అష్టోత్తర పూజలో రూ.200 టికెట్ (కపుల్) తీసుకుని పాల్గొనవచ్చు. ప్రతి గురువారం జరిగే స్వర్ణపుష్పార్చనకు భక్తులు రూ. 1,116 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు.

## టీటీడీ సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలికి ఉంది.

**సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :**

**గదుల వివరాలు:**

ఉచిత గదులు, రూ.50 గదులు – ఖాళీ లేవు.
రూ.100 గదులు, రూ.500 గదులు – ఖాళీ లేవు.

**సేవలు**

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు.
వసంతోత్సవం – ఖాళీ లేవు.
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు.

## బుల్లితెర

W

**సాక్షి SAKSHI TV**


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

### టీవీలో ఈరోజు సినిమాలు



**జెమిని మూవీస్**
ఉ.07.00 పాపే నా ప్రాణం
ఉ.09.30 ప్రియుడు
మ.12.00 ఏప్రిల్ 1 విడుదల
మ.03.00 పెళ్లికాని ప్రసాద్
సా.06.00 ఒసేయ్ రాములమ్మ




**మూవీస్ నౌ**
ఉ.07.45 అండర్‌డాగ్
ఉ.09.25 ఆక్టోపస్సీ
సా.04.50 ద డార్కెస్ట్ అవర్
సా.06.35 మాన్‌స్టర్ హంట్
రా.09.00 స్పెక్టర్




**హెచ్‌బీవో**
ఉ.07.44 స్పై కిడ్స్ 3డి
ఉ.10.51 ఐరన్ మ్యాన్
మ.01.00 ద అకౌంటెంట్
సా.05.05 ద హ్యాంగోవర్-3
రా.11.22 ఆర్గో



**స్టార్ మూవీస్**
ఉ.08.36 ఫెంటాస్టిక్ ఫోర్
మ.12.37 అవతార్
మ.03.56 ఇండిపెండెన్స్ డే
రా.09.00 జూటాపియా
రా.11.11 ద హిల్స్ హ్యావ్ ఐస్ 2



**మా మూవీస్**
ఉ.07.00 విజయం
మ.12.00 రౌడీ అల్లుడు
మ.03.00 నువ్వా నేనా
సా.05.00 పిజ్జా
రా.10.30 మిస్టర్ పెళ్లికొడుకు



**జీ సినిమా**
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.35 బోల్ రాధా బోల్
ఉ.11.59 బాఘీ
సా.05.57 చెన్నై ఎక్స్‌ప్రెస్
రా.09.00 బెంగాల్ టైగర్





# అనధికార రైతుబజార్‌తో బేజారు

- అధిక ధరలకు విక్రయాలు
- ఇబ్బంది పడుతున్న కొనుగోలుదారులు
- పట్టించుకోని అధికారులు



మున్సిపాలిటీ స్థలంలో అనధికారకంగా కూరగాయలు విక్రయాలు చేపడుతున్న దశ్యం

**విజయనగరం రూరల్:**

పట్టణంలోని దాసన్నపేట రింగ్‌రోడ్డు సమీపంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతుబజారుతో పాటు మరో అనధికార రైతుబజారు నిర్వహిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు బజారు ఎదురుగానే వ్యాపారులు మరో రైతుబజార్‌ను తలపించేలా కూరగాయల అమ్మకాలు చేపడుతున్నారు. అసలే రోడ్డు వెడల్పు పనులతో అవస్థలు పడుతున్న ప్రజలకు రోడ్డుపైనే అనధికార రైతుబజార్ ఏర్పాటు చేయడం వల్ల రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు.

**అధిక ధరలతో అవస్థలు**

అధికారిక రైతుబజార్‌కు కూరగాయలు తీసుకువస్తున్న వ్యాపారులు, రైతుల నుంచి వ్యాపారులు తెల్లవారు జామునే కూరగాయలు కొనుగోలు చేస్తుంటారు. వెంటనే అదే రైతుబజార్‌కు ఎదురుగా మున్సిపాలిటీ స్థలంలో రోడ్డు పక్కనే కూరగాయలను రైతుబజార్ ధరలకంటే రెట్టింపు ధరలకు విక్రయించి వినియోగదారుల జేబుకు చిల్లు పెడుతున్నారు. పోనీ రైతు బజార్‌లో కూరగాయలు కొనుగోలు చేద్దామంటే అప్పటికే నాణ్యమైన కూరగాయల ఎంపికలు అయిపోవడంతో నాసిరకం కూరగాయలే కనిపిస్తుంటాయి.దీంతో తాజాగా ఉంటాయన్న కారణంతో అధిక ధరలు చెల్లించి మరీ అనధికార రైతు బజారులోనే కూరగాయలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. రైతుబజార్‌లో బీరకాయలు కిలో రూ. 20 ఉంటే అనధికార రైతుబజారులో 40 రూపాయల చొప్పున విక్రయిస్తున్నారు.

**వెనుకాడుతున్న అధికారులు**

వాస్తవంగా రైతుబజార్‌కు ఎదురుగా ప్రత్యామ్నయంగా మరో కూరగాయల విక్రయ కేంద్రం ఏర్పాటు చేయరాదు. అలా ఏర్పాటు చేసే వ్యాపారులపై మార్కెటింగ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవచ్చు. గత ఐదారేళ్లుగా అనధికార రైతుబజారు, ట్రాఫిక్ ఇబ్బందులపై ప్రజలు కలెక్టర్ గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి కలెక్టర్ ఎం.ఎం.నాయక్ అనధికార రైతుబజార్‌పై చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖాధికారులు, మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు. రెండు రోజుల పాటు హడావిడి చేసిన అధికారులు షరామామూలుగానే వదిలేశారని ప్రజలు మండిపడుతున్నారు. అనధికార రైతుబజారుపై చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చూడాలని పట్టణవాసులు కోరుతున్నారు.

**చర్యలు తీసుకుంటాం**

గతంలో అనధికారకంగా, మున్సిపాలిటీ స్థలంలో విక్రయాలు చేపడుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ప్రజల నుంచి వినతులు వచ్చిన మాట వాస్తవమే. మున్సిపాలిటీ స్థలంలో కూరగాయలు విక్రయాలు చేపట్టడం వల్ల మేము చర్యలు తీసుకోలేకపోతున్నాం. అయితే అధికార రైతుబజార్‌కు ఎదురుగా మరో రైతుబజార్ ఏర్పాటు చేయడం తప్పే. పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

– శ్రీనివాసరావు, మార్కెటింగ్‌శాఖ ఎ.డి

## 'వారం రోజుల పాటు సేవా కార్యక్రమాలు'



సేవా కార్యక్రమాల షెడ్యూల్‌ను విడుదల చేస్తున్న జిల్లా చిరంజీవి యువత

**విజయనగరం మున్సిపాలిటీ:** మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా ఈనెల 14 నుంచి వారం రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు గొర్లె మాధవరావు తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సేవా కార్యక్రమాల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 14న ద్వారపూడిలో నేత్ర వైద్య శిబిరం.. 15న రక్తదానం శిబిరం.. 16న విద్యార్థులకు పుస్తకాల పంపిణీ.. 17న కణపాకలో దంతవైద్య శిబిరం.. 18న కలెక్టరేట్ జంక్షన్‌లో ఉచిత రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు.. 19న అయ్యన్నపేటలో వైద్యశిబిరం.. 20న పైడితల్లమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఈనెల 22న హైదరాబాద్‌లో జరగనున్న చిరంజీవి జన్మదిన వేడుకల్లో పాల్గొంటామన్నారు. కార్యక్రమాల్లో చిరంజీవి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అంజనీపుత్ర బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షుడు త్యాడ రామకృష్ణ, సతీష్, కృష్ణారావు, చిన్న, రాజేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదానం చేస్తున్న యువత

**విజయనగరం కంటోన్మెంట్:** రక్తదానంతో మరొకరి ప్రాణాలు కాపాడవచ్చని ఐఆర్‌సీఎస్ చైర్మన్ ఆర్‌ఆర్‌డీ ప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా కణపాక యూత్ హాస్టల్‌లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత సామాజిక సేవకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ క్లబ్ కార్యదర్శి ఎం త్రినాథరావు, ఉపాధ్యక్షుడు వీఎస్ఆర్ నాయుడు, ఆశ్రయ బ్లడ్‌డోనర్స్ క్లబ్ అధ్యక్షుడు బి రామకృష్ణారావు, ఎమ్మార్ ఉమెన్స్ కాలేజ్ అధ్యాపకులు డి. శశికళ, నవీన్ కుమార్, ఐఆర్‌సీఎస్ మేనేజర్ ఎన్. వెంకటేశ్వరరావు, ఏపీఆర్‌ఓ ఎం. రాము, ఎమ్మార్, చైతన్య కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## గోశాల నిర్మాణానికి స్థలం ఇవ్వరూ..



మాట్లాడుతున్న సూర్యారామ్, తదితరులు

**విజయనగరం కంటోన్మెంట్:** గోశాల ఏర్పాటుకు స్థలం మంజూరు చేయాలని గోవులు, జంతువుల సంరక్షణ సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీబీఎస్ సూర్యారామ్, మద్దిల సోంబాబు కోరారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ, పశువుల అక్రమ రవాణా జోరుగా జరుగుతున్నా అధికారుల్లో చలనం రావడం లేదన్నారు. గోవధ వంటి మహానేర కార్యక్రమానికి మతం రంగు పులిమి పక్కన పెట్టడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. గోశాల కోసం స్థలం ఇవ్వాలని పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేకపోయిందన్నారు. ప్రతి మండలంలోనూ ఓ గోశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కోశాధికారి పనస బంగార్రాజు, ఉపాధ్యక్షురాలు గండికోట శాంతి, ప్రధాన కార్యదర్శి తెరిపల్లి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గండిబోయిన శివప్రసాద్, పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలు



శ్రద్ధాంజలి ఘటిస్తున్న గ్రంథాలయ సంఘం సభ్యులు

**విజయనగరం మున్సిపాలిటీ:** గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కోలగట్ల తమ్మన్నశెట్టి అన్నారు. భారతీయ గ్రంథాలయ రూపశిల్పి ఎస్‌ఆర్.రంగనాథన్ జయంతి పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం కొత్త అగ్రహారం గీతాంజలి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మద్రాసు యూనివర్సిటీకి తొలి లైబ్రేరియన్‌గా ప్రస్థానం ప్రారంభించిన రంగనాథన్ గ్రంథాలయాల ఏర్పాటులో ఎనలేని సేవలందించారన్నారు. ఈ సందర్భంగా మహారాజా పీజీ సెంటర్ ప్రధాన గ్రంథపాలకుడు, ప్రొఫెసర్ డాక్టర్ లంక వెంకట చంద్రశేఖర్‌రావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు సముద్రాల గురుప్రసాద్, మజ్జి కాంతారావు, జమ్ము బంగారం, సభద్రదేవి, పాఠశాల కరస్పాండెంట్ ఎ.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా గ్రంథపాలకుల దినోత్సవం**

**విజయనగరం అర్బన్:** గ్రంథాలయరంగ పితామహుడు పద్మశ్రీ ఎస్.ఆర్.రంగనాథన్ 125వ జయంతి పురస్కరించుకొని గ్రంథపాలకుల దినోత్సవాన్ని స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో తొలిత ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, గ్రంథాలయ రంగంలో ఎస్‌ఆర్ రంగనాథన్ చేసిన కృషిని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ అసిస్టెంట్ లైబ్రేరియన్ కె.శ్రీనివాస్, గ్రంథాలయ సంఘ ప్రతినిధులు పీవీ నరసింహరాజు, అబ్దుల్ రవూఫ్, పట్టా శ్రీను, వసుమర్తి సన్యాసిరావు, అప్పలనాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఆదిత్య డిగ్రీకళాశాలలో....**

ఆదిత్య డిగ్రీ కళాశాలలో గ్రంథపాలకుల దినోత్సవం నిర్వహించారు. ముందుగా రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దామోదరరావు, గ్రంథాలయ అధిపతి యు.భాస్కరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాక్షి సండే క్లాసిఫైడ్స్

ANM కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి
MPHW (F) కోర్సు చేయదలచిన వారికి మంచి అవకాశం.
అర్హత : ఇంటర్ పాస్ (Any Group)
సంప్ర : శ్రీ సత్యసాయి MPHW (F) ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్
C/o డా॥ A.శ్రీరామమూర్తి గారి హాస్పిటల్, Near RTC కాంప్లెక్స్, విజయనగరం.
Cell: 8328098775, 9618336790
X- Ray టెక్నీషియన్ కావలెను




### SPOKEN ENGLISH


■ GITA లో చేరితే ఇంగ్లీష్ మాట్లాడటం వస్తుందా? వస్తుంది రాకపోతే మనీవాపస్. సోమవారం బ్యాచ్ ప్రారంభం. గీతా స్పోకెన్ ఇంగ్లీష్ ఇనిస్టిట్యూట్, విజయనగరం. 7799363322
[S- 615922]

### SPOT ADMINISSION 2017

■ SPOT ADMINISSION 2017 B.Sc (Agricuture), B.A.M.S, M.B.B.S. Cont: 9177379123, 9492028760, www.stenora.in
[K-863601]




### FLAT FOR SALE



■ విజయనగరం టౌన్, కోట ఎదురుగా గూరాచారి వీధిలో రామాగ్రూప్‌హౌస్‌లో 1st ఫ్లోర్, ఫ్లాట్‌నెం. 204, 2BDR 911 Sft East ఫేసింగ్ అమ్మకమునకు కలదు. 8185975330
[S- 604696]

■ 2BHK & 3BHK పూజగది, 900, 1100Sft North ఫేసింగ్, నరసింహ నగర్, తోటపాలెం, విజయనగరంలో ఫ్లాటు అమ్మకమునకు కలవు. 8341740897
[S- 604697]

■ Booking Open 2B/R Flat with Car Park. 25L, Loan can be arranged. 100% Vasthu @ Dharmapuri Road, Padmavathi Nagar, Road No-6, VZM. ✆ 90524 51919
[V- 5795]

■ AP నూతన రాజధాని అమరావతిని ఆనుకొని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అతి తక్కువ ధరకే కలవు. రూ.16,00,000/- మాత్రమే. ✆ 0863-2261313, 94904 51313
[G-46]

### PLOTS FOR SALE



■ బృందావన్ వ్యాలీ PHASE -1, L.P. No:73/2015 విజయనగరం మెడికల్ కాలేజ్ దగ్గర 36 ఎకరాలలో ఆధునిక వసతులతో అతి తక్కువ ధరలలో ప్లాట్స్ కలవు. C: 9985656368, 8500120861
[S- 615878]

■ విజయనగరం పూల్‌బాగ్ కాలనీలో మెయిన్ రోడ్డుకి అత్యంత సమీపంలో 350 చ॥గ॥ ఉడా ప్లాట్లు అమ్మకంనకు కలదు. సంప్రదించండి. 73866 99107
[V- 905]

■ మదుపరులకు శుభవార్త! వైజాగ్‌లో గేటెడ్ కమ్యూనిటీ LPతో భోగాపురం హైవే, తగరపువలస హైవే, ఆనందపురం-శొంఠ్యాం హైవే, సబ్బవరం హైవే, కొత్తవలస హైవే, అచ్యుతాపురం హైవే. ఫ్రీ రిజిస్ట్రేషన్. ఫోన్ : 89784 445498
[V- 596931]




### BUSINESS OFFER

■ నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44326 & 91339 39826.
[R-167]

■ తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియ ల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822.
[H-618886]

### యాత్రలు

■ 2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారకలు, 5/9 & 22/9 చారదం, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ కావేరీ పుష్కర యాత్ర. 22/9 శ్రీ లంక, నేపాల్, కేరళ ట్రిప్స్.. సాయిచరణ్ : 93983 36779
[P-872906]

### VASTHU

■ ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, గ్రూప్ హౌస్, అపార్ట్‌మెంట్స్‌కు వాస్తు సరిచేసుకోండి, ఆనందంగా జీవించండి. వాస్తు సిద్ధాంతి గారు డా॥ కె.హెచ్.రావు. ✆ 92466 24248
[V- 5796]




■ ప్రముఖ హోటల్స్‌లో పనిచేయుటకు Banquet Waiters, House keeping, Kitchen stewards కావలెను. జీతం: 9000/- సంప్ర॥ 9985379616
[S- 615892]

■ విజయనగరంలో ప్రారంభించనున్న అన్ని కులముల మ్యారేజ్ బ్యూరో నందు కమీషన్ పై పనిచేయుటకు ఏజెంట్లు కావలెను. (స్త్రీ/పురుషులు). సంప్రదించండి : 08922 - 234559, 8500507235
[S- 604695]

■ WANTED Required Immediately G.M. 10,000/-, DGM / AGM 8,000/- (Tele Callers 5,000/- only Female). Cont: 7799334841
[S- 615930]

■ జాబ్ మేళా: గుర్తింపు పొందినYMMC కం.లో శ్రీకాకుళం,విజయనగరంలో జాబ్‌చేయుటకు స్త్రీ/పు కావలెను.అ:10th -డిగ్రీP/F జీ:శిక్షణలో 5500 +రూంఫ్రీ తర్వాత15,000+బైక్. 9000700524.
[T-863164]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (విశాఖపట్నంలో) ముసలి వారికి సేవ చేయుటకు (M/F) కావలెను. వయస్సు 20-50 సం॥. భోజనం, వసతి, మంచి జీతం. ✆ 99514 81122, 99514 91122
[V- 596902]

■ WANTED SALES OFFICERS for VZM, SKKL for Money Plus Associates of HDFC Bank/Personal Loans. PT/FT commission base. cont : 96660 22434.
[V- 596891]

■ Hydలో 5 Star Hotelsలో క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్, సె॥గార్డ్స్, సూ॥వై॥ కావలెను. జీ॥ 9000-14000/- రూం+భోజనం ఫ్రీ. సంప్ర: 9-3-140, Ph: 8885200700.
[H-693375]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272
[H-693227]

■ Hyd. లో ఫిలిం ఫంక్షన్ హాల్స్‌కి, 5 స్టార్ హోటల్స్‌కి క్యాటరింగ్ బాయ్స్, హెల్పర్స్, హౌస్‌కీపింగ్, సె॥గార్డ్స్ కావలెను. జీ: 10,500- 12,000/- రూం+ భోజనం ఫ్రీ సాత్విక (ఎ) ప్లైజెస్, రెజిమెంటల్ బజార్, Sec. 9618393208.
[H-693386]

### గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



# జ్యూట్ మిల్లు గేట్లు తెరిచారు

❖ ఏడాదిన్నర తరువాత పనిలోకి కార్మికులు

**కొత్తవలస:** కొత్తవలస ఉమా జ్యూట్ మిల్లు గేట్లు ఎట్టకేలకు శనివారం తెల్లవారుజామున తెరచుకున్నాయి. జ్యూట్‌మిల్లు యజమానులు తీగెల అన్నాజీ, టి.అన్నాజీలు పూజలు చేసి మిల్లు తెరిచారు. గత సంవత్సరం ఫిబ్రవరి 8న కార్మికుల వైఖరివల్లే మిల్లు మూసేస్తున్నామంటూ.. కార్మికులకు ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా షట్టర్ దించారు. మిల్లు తెరవాలంటూ కార్మిక నాయకులకు యాజమాన్యానికి మధ్య పలు దఫాలుగా ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో డీసీఎల్ వద్ద జరిగిన చర్చలు ఫలప్రదం కాలేదు. కార్మికులు ఐఎఫ్‌టీయూని వీడి స్వతంత్ర కార్మిక సంఘంగా ఏర్పడి యాజమాన్యంతో చర్చలు జరిపారు. యాజమాన్యం, కార్మికులు అంగీకారానికి రావడంతో జ్యూట్ మిల్లు సైరన్ మరలా మోగింది. దీంతో కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రెండు షిఫ్టులలో కార్మికులు పనిచేస్తున్నారు.




మిల్లులో పనిచేస్తున్న కార్మికులు

కార్మికులందరూ పనిలోకి చేరకపోవడం వల్ల రెండు షిఫ్టులు నిర్వహిస్తున్నట్టు యాజమాన్యం ప్రతినిధులు తెలిపారు. పాత వారందరినీ పనిలోకి తీసుకుంటామని తెలిపారు. ఏడాదిన్నర కాలంగా మిల్లు మూతపడి ఉండడం వల్ల యంత్రాలు జంగుపట్టిపోయాయని, వారం రోజుల్లో అంతా సర్దుకుంటుందని తెలిపారు. ప్రస్తుతానికి జ్యూట్ కొరత లేదన్నారు.

# నోరూరించే ద్రాక్ష..



సిరిపురంలో మేడపైన ద్రాక్ష గుత్తులు



తాటిపూడిలో ఏపుగా కాసిన ద్రాక్ష

**గంట్యాడ:** మండలంలోని సిరిపురం, తాటిపూడి గ్రామాల్లోని ఇళ్ల ఆవరణలో సాగుచేసే ద్రాక్ష పంట నోరూరిస్తోంది. సిరిపురం గ్రామంలో రాజేటి గంగరాజు (తాపీమేస్త్రి) ఇంటి ముందు వేసిన ద్రాక్ష పాదు గుత్తులు గుత్తులుగా కాసింది. గత ఏడాది రామవరం నుంచి మొక్కను తెచ్చి నాటితే ఇప్పుడు కాపుకొచ్చిందని తెలిపారు. తాటిపూడిలో బోట్ డ్రైవర్ రామారావు ఇంటి ఆవరణలో ద్రాక్షపాదు ఏపుగా పెరిగి మంచి కాపుకాస్తోంది. ద్రాక్ష సాగుకు మన ప్రాంత వాతావరణం కూడా సరిపోతుందని వారు చెబుతున్నారు.

# అధిక ఉష్ణోగ్రతతో వరి పైరుకు తెగుళ్లు

**విజయనగరం ఫోర్ట్:** వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఉష్ణోగ్రత పెరగడంతో వరి పైరుకు అధికంగా తెగుళ్లు సోకుతాయని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు. అప్రమత్తంగా ఉండటంతోపాటు నివారణ చర్యలు తీసుకుంటే తెగుళ్ల బారి నుంచి రక్షించకోగలమని సూచిస్తున్నారు. వరి నాట్లు, వెదలు పూర్తయి దాదాపు 40 రోజులు దాటుతుండటంతో పైరుకు ఇది తెగుళ్ల కాలమని, ఇదే సమయంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు పాటిస్తే మంచి దిగుబడులు సాధించు కోవచ్చని వివరించారు. ప్రస్తుతం వరి పైరుకు అగ్గి తెగులు, పొడతెగులు, ఎండాకు తెగులు ప్రారంభమైందని, రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. వాతావరణం వేడెక్కడం, వరి పైరుకు కావాల్సినంత నీరు లేకపోవడం వల్ల తెగుళ్లు వ్యాపిస్తాయని భాస్కరరావు వివరించారు.

**జాగ్రత్తలు ఇలా..**

**అగ్గి తెగులు**

వరి పైరు ఆకు మీద చిన్న డైమండ్ లాంటి ఆకారంతో మచ్చలు ఏర్పడతాయి. అనంతరం ఆకంతా వ్యాప్తి చెంది నల్లగా మారి దుబ్బంతా మాడిపోతుంది.

**నివారణ**

అగ్గి తెగులు నివారణకు ట్రైక్లోజిన్‌బాన్ ఎకరాకు 120 గ్రాములు ఫౌడర్ నీటిలో కలిపి సుమారు 150 లీటర్లు కలిపి పిచికారీ చేసుకోవాలి. అలాగే పెస్టోసైక్లిన్ 18 గ్రాములు నీటిలో కలిపి ఎకరాకు 150 లీటర్లు పిచికారీ చేసుకోవాలి.

**పొడ తెగులు**

వరి పైరుకు మొదటి భాగం నుంచి ఈ తెగులు సోకుతుంది. మొదటి భాగంలో పొడ పాము మీద ఉన్న మచ్చల్లా



ఎండు ఆకు తెగులు సోకిన వరి పైరును పరిశీలిస్తున్న ఏవో భాస్కరావు

వరి పైరు దుబ్బుకు సోకి కింద నుంచి పైకి వెళ్తుంది. అలాగే వరి దుబ్బంతా మచ్చలతో మారి ఎండిపోతుంది.

**నివారణ**

పొలం గట్ల మీద ఉన్న గడ్డిని పూర్తిగా తొలగించడం, అవసరమైతే ఆ గడ్డిని కోసేయడం వల్ల కూడా నివారణ చేసుకోవచ్చు. వీటితోపాటు పొడ తెగులు నివారణకు కాంటాఫ్ ఎకరాకు 400 మిల్లీ లీటర్లు 150 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. అలాగే అవతార్ అర కేజీ పౌడర్ తగినంత నీటిలో కలిపి పిచికారీ చేసుకుంటే నివారణ చేసుకోగలం.

**ఎండు ఆకు తెగులు**

వరి పైరు ఆకులకు ముందుగా ప్రారంభమై ఈ తెగులు చివరి వరకూ సోకుతుంది. ఆకుపచ్చని రంగును క్రమేపి హరించి వరి ఆకులన్నీ బూడిద రంగులోకి మార్చేస్తుంది. దీనివల్ల ఆకులతోపాటు వరి పిలకలన్నీ ఎండిపోయి దుబ్బు చచ్చి పోతుంది. దీని నివారణకు ఫ్లాంటా మాసిన్ 100 గ్రాములు గానీ 200 గ్రాములు ఎండోఫిల్ జెడ్ 78 పిచికారీ చేయాలి.

# సాగునీరందేనా..?

- అభివృద్ధికి నోచుకోని కాలువలు
- రాయిని బ్లాస్ట్ చేయడానికి అనమతులు ఇవ్వాలి: రైతులు


డీప్ కటింగ్ చేయాల్సిన కాలువలో రాళ్లు

**సీతానగరం:** పాలకులు, అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారుతోంది. సాగునీటి వనరుల అభివృద్ధి విషయంలో అవలంభిస్తున్న విధానం వల్ల పంటలు పండే పరిస్థితి కనిపించడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని జంఝావతి ప్రాజెక్ట్ ద్వారా ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు 35 గ్రామాలకు చెందిన సుమారు 24 వేల ఎకరాల భూములకు సాగునీరు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా కాలువ అభివృద్ధి పనులకు రూ. 39 కోట్లు విడుదల చేశారు. అయితే కాలువలను అభివృద్ధి చేయడానికి రైతుల నుంచి 4 నుంచి 5 ఎకరాల భూమి ల్యాండ్ ఎక్విజేషన్ చేయాల్సిఉంది. గరుగుబిల్లి మండలం ముత్యాలదొరవలస నుంచి ఇప్పలవలస మీదుగా జోగింపేట, పెదభోగిలిలలో ఉన్న పెద్ద సాగునీటి చెరువు వరకు కాలువలు అభివృద్ధి పరచాల్సి ఉంది. అయితే అభివృద్ధి పనులు చేయాలంటే కాలువకు అడ్డుగా 24వ కిలోమీటర్, 23వ కిలోమీటర్, 12వ కిలోమీటర్ వద్ద రాయి పణుకు (డీప్ కట్టర్)లను బ్లాస్ట్ చేయాల్సి ఉంది. అయితే రాయి పేల్చడానికి ఎటువంటి అనుమతులు రాకపోవడంతో పనులు ముందుకెళ్లలేదు. ఇదిలా ఉంటే జంఝావతి ప్రాజెక్ట్ కాలువ ద్వారా నిడగల్లు మాకినాయుడు చెరువుకు నీరు చేరుతుంది. ఈ చెరువు నిండిన తర్వాత నిడగల్లు పంచాయతీలో ఉన్న నీలసాగరం, తదితర చెరువులకు నీరు చేరడంతో వేలాది ఎకరాల భూమికి సాగునీరు అందేది. అయితే అడ్డాపుశిల వద్ద బ్రాంచి కాలువ లోతు కావడం.. అక్కడి నుంచి నిడగల్లు వరకు కాలువను అభివృద్ధి చేయకపోవడంతో ఇంతవరకు పంట పొలాలకు సాగునీరు అందలేదు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పనులు ప్రారంభించే ముందు మూడు చోట్ల ఉన్న డీప్ కట్టర్ పనులు, ల్యాండ్ ఎక్విజేషన్ పనులు చేపట్టి ఉంటే బాగుండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### ఎండుతున్నాయి.



జంఝావతి కాలువ ఆయకట్టులో నాకు రెండు ఎకరాల భూమి ఉంది. వర్షం పడకపోయినా జంఝావతి కాలువ నీటితో సాగు చేపట్టేవాడిని. ఈ ఏడాది బాలగుడబ–అడ్డాపుశీల గ్రామాల మధ్య కాలువ నీరు మా ప్రాంతానికి రాకపోవడంతో వరినార్లు ఎండిపోతున్నాయి.

– **బి.శ్రీరాములునాయుడు**, రైతు, నిడగల్లు

### ఫలితం లేదు....



జంఝావతి కాలువను ఆనుకొని మూడెకరాల భూమి సాగుచేస్తున్నాను. కాలువ ద్వారా ఈ ఖరీఫ్ సీజన్‌కు నీరు విడుదల చేస్తామని ప్రకటించడంతో అనుకున్న సమయానికంటే ముందుగా వరినారు వేశాను. నీరు రాకపోవడంతో వేసిన వరినారు ఎండిపోయింది.

**పి.తవిటినాయుడు**, రైతు, నిడగల్లు

### యుద్ధప్రాతిపదికన..

జంఝావతి కాలువ అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన చేపడుతున్నట్లు కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. 18 నెలల్లో పనులు చేయాల్సి ఉన్నప్పటికీ, డీప్ కటింగ్‌కు అనుమతులు రావాల్సి ఉందని చెబుతున్నారు. అలాగే అభివృద్ధి పనుల్లో భాగంగా కాలువల్లో తీసిన మట్టి బయట వేయడానికి అవసరమైన భూములను సేకరించాల్సి ఉందని, ఈ పనులు పూర్తయితే సకాలంలో నీరు అందించగలమని కాంట్రాక్టర్ అభిప్రాయపడుతున్నారు.

## పెళ్లి వాహనం బోల్తా...

- పెళ్లి కుమార్తెకు తీవ్ర గాయాలు
- మరో నలుగురికి స్వల్ప గాయాలు


పెళ్లికుమార్తెను పరీక్షిస్తున్న వైద్యుడు శివకుమార్

**సాలూరు/సాలూరు రూరల్:** వాహనం బోల్తా పడిన సంఘటనలో పెళ్లికుమార్తెకు తీవ్ర గాయాలు కాగా, మరో నలుగురికి స్వల్ప గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మక్కువ మండలంలోని మార్కొండిపుట్టి వీఆర్వో రొంపల్లి తిరుపతిరావు కుమార్తె వసంత వివాహం శుక్రవారం రాత్రి గ్రామంలో ఘనంగా జరిగింది. శనివారం ఉదయం అత్తవారి ఊరైన విశాఖలోని గోపాలపట్నానికి టాటా ఏస్ వాహనంలో పయనమయ్యారు. ఉదయం 8.30 గంటలకు సాలూరు మండలంలోని దేవుబుచ్చంపేట గ్రామం మలుపు వద్దకు వచ్చేసరికి వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పెళ్లి కుమార్తెతో పాటు మరో నలుగురు గాయపడ్డారు. వెంటనే స్థానికులు క్షతగాత్రులను సాలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు రామమూర్తి, శివకుమార్ ప్రథమ చికిత్స అందజేసి, మెరుగైన వైద్యం కోసం పెళ్లికుమార్తెను విజయనగరం తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి..


ప్రమాదంలో గాయపడిన సాయి

**విజయనగరం ఫోర్ట్/గంట్యాడ:** రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు గాయపడిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని వీటీ అగ్రహారంలో అమరాన్ బ్యాటరీ ఏజెన్సీ నిర్వహిస్తున్న జి.సాయి అనే యువకుడు గంట్యాడ మండలం పెదవేమలి గ్రామానికి బ్యాటరీ పట్టుకుని వెళ్తుండగా, గ్రామ సమీపంలో ట్రాక్టర్‌ను తప్పించే ప్రయత్నంలో వాహనం వెనుక ఉన్న రాడ్డు తగిలి కిందపడి గాయపడ్డాడు. వెంటనే స్థానికులు 108 వాహనంలో క్షతగాత్రుడ్ని విజయనగరం కేంద్రాస్పత్రికి తరలించారు. గంట్యాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఒకరికి..


చికిత్స పొందుతున్న అప్పలనాయుడు

**పార్వతీపురం టౌన్:** ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు గాయపడి న సంఘటన శనివారం చోటుచేసుకుంది. పార్వతీపు రం నుంచి కంబరివలసకు ద్విచక్రవాహనంపై వెళ్తున్న బి.అప్పలనాయుడును పాలకొండ నుంచి పార్వతీపురం వస్తున్న మేరి అనే మహి ళ సుంచి వద్ద ద్విచక్ర వాహనంతో ఢీ కొనడంతో అప్పలనాయుడు కాలు విరిగింది. వెంటనే ఇతడ్ని పార్వతీపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## టాటా ఏస్, ద్విచక్ర వాహనం ఢీ..

**గజపతినగరం రూరల్:** మండలంలోని జిన్నాం గ్రామ సమీపంలో టాటా ఏస్, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఇద్దరు గాయపడిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. వేమలి గ్రామానికి చెందిన కోరాడ తవిటినాయుడు, పాండ్రంకి చిన్నారావు ట్రాక్టర్ సామానులు కొనుగోలు చేసుకొని తమ స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, జిన్నాం వద్ద ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహనం ఢీకొట్టడంతో ఇద్దరూ గాయపడ్డారు. క్షతగాత్రులకు స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం విజయనగరం తరలించారు. టాటా ఏస్ డ్రైవర్ శివకుమార్‌ను అదుపులోకి తీసుకుని పోలీసులు కేసు నమోదు చేశారు.

## కారు ఢీకొని మహిళ మృతి

**విజయనగరం టౌన్:** పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో కారు ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి జరిగింది. ట్రాఫిక్ ఎస్సై వాసుదేవరావు తెలియజేసిన వివరాల ప్రకారం... పట్టణంలోని సున్నంబట్టీ వీధికి చెందిన కమలమ్మ (65) స్టేషన్ రోడ్డు దాటుతుండగా, వెనుక నుంచి వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లోపాలు సరిచేయాలి

- ఏపీ మధ్యాహ్న భోజన కార్మిక సంఘ జిల్లా కమిటీ డిమాండ్

**విజయనగరం అర్బన్:** ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్నం భోజన పథకానికి సంబంధించి లోపాలను సరిచేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు ఎం.మురళీధరరావు తెలిపారు. శనివారం స్థానిక అమర్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు పలు తీర్మానాలు చేశారు. గుడ్ల పంపిణీలో ఇటీవల చేపట్టిన నూతత విధానం సక్రమంగా లేదని ఆరోపించారు. గుడ్డు సైజు, బిల్లింగ్ నుంచి పంపిణీ వరకు అడుగడుగునా అక్రమాలే చోటుచేసుకుంటున్నాయన్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు ఈ నెల 28న కలక్టరేట్ ఎదుట మధ్యాహ్నం భోజన పథకం నిర్వాహకులతో ధర్నా చేపడతామని స్పష్టం చేశారు. సమావేశంలో ఐఏటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.కృష్ణంరాజు, సంఘ ప్రధాన కార్యదర్శి లక్ష్మి, సభ్యులు జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా ఉచిత ఇసుక పాలసీ..


- కలెక్టర్ వివేక్ యాదవ్

**విజయనగరం కంటోన్మెంట్:** ఉచిత ఇసుక పాలసీని పక్కాగా అమలు చేయకుంటే చర్యలు తప్పవని కలెక్టర్ వివేక్‌యాదవ్ అన్నారు. ఇటీవల జిల్లా స్థాయి కమిటీ ఆధ్వర్యంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయాలని స్పష్టం చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కొంతమంది అధిక ధరలకు ఇసుక విక్రయిస్తున్నారని, దీనిని నివారించేందుకు స్థిరమైన ధరను నిర్ణయించామన్నారు. సబ్ కమిటీని నియమించి తర్వాత ఈ ధరలను జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు. నాలుగు మున్సిపాలిటీల పరిధిలో ఇసుక ధరలను నిర్ణయించి వాటిని అమలు చేయనున్నట్లు తెలిపారు. విజయనగరం మున్సిపాలిటీ పరిధిలో ఒక ట్రాక్టర్ లోడ్ ఇసుక అన్ని చార్జీలతో కలిపి రూ.1500గా ధర నిర్ణయించామన్నారు. ఇందుకోసం నెల్లిమర్ల, గజపతినగరం, గుర్ల మండలాల్లోని రీచ్‌ల నుంచి ఇసుక పొందవచ్చని చెప్పారు. పార్వతీపురం మున్సిపాలిటీలో రూ.1700.. బొబ్బిలిలో రూ.1500.. సాలూరులో1300 రూపాయలు చొప్పున ధర నిర్ణయించినట్లు తెలిపారు. పార్వతీపురం మున్సిపాలిటీకి సంబంధించి సీతానగరం, గరుగుబిల్లి, కొమరాడ మండలాల్లోని ఇసుక రీచ్‌ల నుంచి... బొబ్బిలికి సంబంధించి సీతానగరం, తెర్లాం, బాడంగి మండలాల్లోని ఇసుక రీచ్‌ల నుంచి,.. సాలూరు మున్సిపాలిటీకి సంబంధించి సీతానగరం, రామభద్రపురం, సాలూరు మండలాల్లోని ఇసుక రీచ్‌ల నుంచి మాత్రమే ఇసుక పొందాలన్నారు.


# బెల్ట్ దుకాణాలపై కేసులు

**విజయనగరం రూరల్:** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏఈఎస్ వై.భీమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిబ్బంది బెల్ట్ షాపులపై శనివారం దాడులు చేపట్టారు. గంట్యాడ మండలం కొర్లాం గ్రామానికి చెందిన బెల్ట్‌షాపు నిర్వాహకుడు కె.సత్యనారాయణ నుంచి ఐదు మద్యం సీసాలు, నాలుగు బీరు బాటిళ్లు..తామరాపల్లి గ్రామంలో పొట్నూరు అప్పారావు నుంచి ఏడు మద్యం సీసాలు.. వేపాడ మండలం భర్తవానిపాలెంలో పోతల రాంబాబు నుంచి 16 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని నిందితులను ఎస్.కోట ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. అలాగే బొబ్బిలి ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని బలిజిపేట మండలం మురగడంలో ఓ బెల్ట్ దుకాణంపై దాడి చేసి 11 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని నిర్వాహకుడిపై కేసు నమోదు చేసి బొబ్బిలి ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు. దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఎంవీఎస్ లోకేశ్వరరావు, ఎస్సై కరుణలత, హెడ్‌కానిస్టేబుళ్లు నాగేశ్వరరావు, గీతారాణి, శ్రీనివాసరావు, కానిస్టేబళ్లు, తదితరులు పాల్గొన్నారు.

### వైన్‌షాపు సీజ్

**మెంటాడ:** మండలంలోని చల్లపేటలో ఉన్న వైన్ షాప్‌ను ఎక్సైజ్ సీఐ రాజశేఖర్‌నాయుడు శనివారం సీజ్ చేశారు. వివరాల్లోకి వెళితే.. ఆంధ్ర పోలీసులు ఇటీవల పలు బెల్ట్‌షాపులపై దాడి చేసి మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆయా బెల్ట్‌షాపుల నిర్వాహకులు తాము చల్లపేటలోని వైన్‌షాపు నుంచి మద్యం తీసుకువచ్చినట్లు చెప్పడంతో ఎక్సైజ్ సిబ్బంది ఆ షాపును సీజ్ చేశారు.

- మూగజీవాల సేవలో దంపతులు
- ఇంట్లో కుక్కలు, పిల్లల పెంపకం
- ఊరంతా తిరిగి ఆహారం పంపిణీ
- నిత్యం ఆరు కిలోల బియ్యంతో వంట
- మాంసాహారానికి నెలకు రూ.1500
- సత్యవతి, నారాయణ స్వామి సేవానిరతి




# ఊర కుక్కలకో ఊరం

*తెల్లారైతే చాలు.. ఏం వండాలి.. పిల్లల క్యారేజిలో ఏం పెట్టాలి. అతిథుల కోసం ఏంటి తయారు చేయాలి.. ఏ ఇంట్లోనైనా ఇదే ఆలోచన. ఆ దంపతులిద్దరూ అలాగే ఆలోచిస్తారు. రోజూ వంటకాలు సిద్ధం చేస్తారు. కానీ వాటిని నోరు లేని జీవాలకు కొసరికొసరి తినిపిస్తారు. ఆర్జించిందంతా వాటికే ఖర్చు పెడతారు. ఇంట్లో 20 శునకాలు, అర డజను పిల్లుల్ని పెంచుతున్నారు. అంతేనా.. లేచింది మొదలు నిద్రపోయే వరకు ఊరంతా తిరుగుతారు. శునకాలు, పిల్లులు, కాకుల ఆకలి తీర్చడంలో నిమగ్నమవుతారు. మూగ జీవాల సేవ అక్షరాలా దైవసేవేనని విశ్వసించే పాండ్రంకి సత్యవతి, నారాయణ స్వామి దంపతులపై ప్రత్యేక కథనమిది.*

*– విజయనగరం కంటోన్మెంట్*


సత్యవతి, నారాయణ స్వామి ఇంట కుక్కలు, పిల్లులు

విజయనగరం పెద్ద చెరువు గట్టుపై నివసిస్తున్న పాండ్రంకి సత్యవతి, నారాయణ స్వామి దంపతులకు మూగజీవాలంటే వల్లమాలిన ప్రేమ. పస్తులుండేందుకైనా సిద్ధమైపోతారు తప్ప నోరు లేని జీవాల కడుపు నింపకుండా నిద్రపోరు. వాటి ఆకలి తీర్చకపోతే ఏదో కోల్పోయినట్టు కుమిలిపోతారు. నిరుపేద కుటుంబానికి చెందిన సత్యవతికి చిన్నప్పటి నుంచి మూగజీవాలంటే అమితమైన వాత్సల్యం. వాటిని దగ్గరకు తీసుకుని ముద్దాడి ఏదైనా తినిపించి కానీ వెళ్లేది కాదు. పెళ్లయితే ఈ అభిమానాలు పోతాయిలే అని అందరూ అనుకున్నారు. కానీ ఆమె అభిరుచులకు సరిగ్గా సరిపోయే వ్యక్తి భర్త రూపంలో దొరికాడు. భర్త నారాయణ స్వామికి కూడా మూగ జీవులంటే అంతులేని అభిమానం. ఇంకేముంది? అప్పటి నుంచి వారి సంతానంతో పాటు జంతువులు కూడా కుటుంబ సభ్యులైపోయాయి. తమకు కలిగిన ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారునితో పాటు మూగజీవాల ఆలనా పాలనా చూసుకుంటున్నారు.


శునకాలు, పిల్లులకు కొన్న మందులతో సత్యవతి

## సుస్తీ చేస్తే తగ్గే వరకూ సపర్యలు

వాటికి సుస్తీ చేస్తే సత్యవతి వెంటనే పశు వైద్యునికి ఫోన్ చేసి చికిత్స చేయిస్తుంది. అవసరమైతే వాటిని తీసుకెళ్లి పరీక్షించి మందులు రాయించి కొనుగోలు చేస్తుంది. వీరి ఇంటికి సమీపంలో పశు వైద్య కేంద్రం ఉండేది. ఇప్పుడు అది రింగు రోడ్డుకు తరలిపోయింది. అయినా అక్కడి వరకూ వెళ్లి మందులు తీసుకొస్తుంది. పశు వైద్యులు కూడా ఈమె అభిమానానికి ఎంతో సంతోషించి ముందుగా సత్యవతి తీసుకొచ్చిన శునకాలకు చికిత్స చేసి పంపిస్తారు. వాటికి నయమైతే ఆమె ఆనందం అంతా ఇంతా కాదు.

## రేషన్ బియ్యంతోనే వంట

రేషన్ బియ్యం తినని వారికి కొంత సొమ్ము చెల్లించి సత్యవతి సేకరిస్తుంది. ఇటీవల రేషన్ సరకులను వరుసగా తొలగించడం తెలిసిందే. బియ్యం కూడా ఆపేసి నగదు బదిలీ పథకాన్ని అమలు చేస్తారన్న వార్తలు రావడంతో మూగజీవాల పరిస్థితేమిటని ఆవేదన వ్యక్తం చేస్తోంది.

## పిల్లలు వారిస్తున్నా..

సత్యవతి, నారాయణస్వామి పిల్లలు ముగ్గురూ వివిధ ఉపాధి పనులు చేసుకుంటున్నారు. వారు ఏదైనా అవసరానికి డబ్బు ఇస్తే శునకాలు, పిల్లులు, కాకులకు ఖర్చు చేస్తుంటారు. ఇంటికొచ్చే వాటికి పెట్టండి.. అన్ని కూడళ్లకూ వెళ్లి తిరుగుతూ ఇబ్బంది పడకండని తల్లిదండ్రుల్ని వారిస్తున్నా మూగజీవాల సేవ మానుకోలేకపోతున్నారు. ఇలా ఎంత కాలం చేస్తారని ప్రశ్నిస్తే ఎంత కాలమైనా చేస్తామని సత్యవతి స్పష్టం చేసింది. ఎవరైనా వందో రెండు వందలో ఇచ్చి శునకాల కోసం ఖర్చు చేయండంటారు. మరికొందరు మీకు దేవుడు కరుణిస్తాడని దీవించి వెళ్లిపోతుంటారు.

### ఆరు కూడళ్లకు ఆహారం మోసుకెళ్తూ..

పాండ్రంకి సత్యవతి, నారాయణ స్వామిలు ఏయే కూడళ్లలో ఎన్ని కుక్కలు ఉంటాయో తెలుసుకుంటారు. వాటికి లెక్క ప్రకారం భోజనం వండి పట్టుకెళ్తారు.. విజయనగరంలోని గంట స్తంభం, కోట కూడలి, తోటపాలెం, మయూరి కూడలి, సింగపూర్ సిటీ, బాలాజీ కూడలి వంటి ప్రాంతాలకు ఇంట్లో అన్నం కూరలు కలిపి తీసుకెళ్తారు. ఓ సారి ఉదయం పెడితే మరో రోజు రాత్రి వేళ తీసుకెళ్తారు. సత్యవతిని చూడగానే వెంటనే అవన్నీ తోక ఊపుకొంటూ ఆప్యాయంగా వస్తాయి. అన్నం పెట్టగానే తిని వెళ్లిపోవు. ప్రేమగా సత్యవతి నిమురుతుంటే గారాలు పోతాయి. వాటితో ఆమె కాసేపు గడిపి తిరిగి వెనక్కి వచ్చేస్తుంది.

### రోజూ ఆరు కిలోల అన్నం తయారీ

శునకాలు, పిల్లులకు సత్యవతి రోజుకు 6 కిలోల బియ్యం వండుతుంది. చికెన్ సెంటర్లో తొలగించిన పదార్థాల (కాళ్లు, చర్మం, ఎముకలు) ను కొనుగోలు చేస్తుంది. ఇందుకు ప్రతి నెలా రూ.1500 పైనే వెచ్చిస్తుంది. వాటిని వండి మూగజీవాల ఆకలి తీరుస్తుందా కుటుంబం. ఇంటి వద్ద ఉన్న వాటికి రెండు కిలోలు, ఇతర ప్రాంతాల్లోని జంతువులకు నాలుగు కిలోలు వండి తీసుకెళ్తుంది.

### కానరాని జాతివైరం

సత్యవతి, నారాయణ స్వామిల ఇంట్లో శునకాలు, పిల్లులు కలిసి మెలసి ఉంటాయి. ఇంట్లో సుమారు 20 కుక్కలు, మరో అయిదారు పిల్లులున్నాయి. ఇవన్నీ కలసి మెలసి ఉంటాయి. దెబ్బలాడుకోవడం కనిపించదు.

కొన్నాళ్ల క్రితం
కుక్కల్ని తీస
కెళ్లే మున్సి
వ్యాను వస్తే
తికి దడ పు
చంపేస్తారేమో
దన చెందేది.
వచ్చి వెళ్లే వ
ఉండి
రక్షించేది. ఒ
ప్రాంతంలోనైన
కెత్తే మున్సిపా
వెంటపడి మరీ
మళ్లీ ప్రేమ


మూగజీవాల

### ఎక్కడికెళ్లినా మాతోనే

శునకాలు, పిల్లులు మా
కుంటాయి. తెల్లవారితే చాల
మాకు కాలక్షేపం. మంచినీళ్లకే
ట్‌కు వెళ్లినా మాతోనే ఉంటా
కృత్యమైపోయింది. అదృష్టం
కూడా ఇదే సేవతో ఆనందం
మూగజీవాలు నోరు తెరిచి ఏవీ
ఆకలెవరు తీరుస్తారు? అందుకే

నాక



## మబ్బే మసకేసిందిలే

హఠాత్తుగా చీకట్లు కమ్ముకుంటాయి. ఆకాశాన్నిండా మేఘాలు అలముకుంటాయి. వాన కురవకుండా ఊరిస్తుంటాయి. కొద్దిరోజులుగా జిల్లాలో ఇదే పరిస్థితి. విజయనగరం పట్టణాన్ని శనివారం కారుమబ్బులు కమ్మేశాయి. మధ్యాహ్నం 12 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మేఘాలు దోబూచులాడాయి.

-విజయనగరం అర్బన్



మబ్బు పట్టిన ఆకాశం

# ...పింపు

## కుక్కల వ్యానొస్తే కలవరం

...పల్ ...చాలు సత్యవ ...ట్టేది. వాటిని ...నని తీవ్ర ఆవే ... ఆ వాహనం ...రకూ అక్కడే ...తీసుకెళ్లకుండా ...క వేళ ఏ ...ా ఇలా తీసు ...లిటీ వాహనం ... వాటిని తెచ్చి ...ను పంచేది.

ఓసారి ఇలానే చిన్న పిల్లలున్న కుక్కను మున్సిపాలిటీ వాళ్లు బండిలో పడేసి తీసుకెళ్లిపోయారు. దీంతో పాలు తాగాల్సిన చిన్న కుక్క పిల్లలు అరుస్తుంటే సత్యవతి మనసు ద్రవించిపోయింది. వెంటనే వెళ్లి ఆ తల్లి కుక్కను తీసుకొచ్చి పిల్లల దగ్గరికి చేర్చేవరకూ అన్నం మెతుకు కూడా ముట్టలేదని చెప్పింది. ఇలా రెండుసార్లు జరిగిందని తెలిపింది.



...తో నిత్యం సహవాసం

### ...ే..



... పక్కనే పడు...
...ు.. వాటితోనే ...ళ్లినా, మార్కె...
...యి. ఇది నిత్య... కొద్దీ నా భర్త ... పొందుతున్నారు.
...ు అడగలేవు కదా? వాటి... మేం మా చేతనైనంత సాయం చేస్తున్నాం.

– పాండ్రంకి సత్యవతి

### ...కూ ఆనందమే ..


...మూగజీవాల సేవ దైవసేవతో సమానమని ...నమ్ముతాం. ఆ విషయంలో మా దంపతులిద్ద...రిదీ ఒకటే అభిప్రాయం కావడంతో ఎలాంటి ...విబేధాల్లేవు. ఆమె కన్నా మరో మెట్టు ఎక్కువ ...వ చేయాలనిపిస్తుంది. ఈ జీవితంలో ఇంత... ఆనందం మరొకటి ఉండదు.

– నారాయణ స్వామి



- నేడు లెఫ్ట్ హ్యాండర్స్ డే
- విలక్షణం.. ఎడమ చేతివాటం
- సమాజంలో ప్రత్యేక గుర్తింపు
- ప్రపంచ వ్యాప్తంగా ఎందరో ప్రముఖులు

# లెఫ్ట్.. మాకు 'రైట్'



నమ్మకమైన మిత్రుడిని కుడిభుజం లాంటి వాడంటారు.. కుడి చేతికున్న ప్రాధాన్యం అలాంటిది. మరి.. మీరెప్పుడైనా ఎడమ చేతితో రాయడానికి ప్రయత్నించారా.. అబ్బే మావల్ల కాదంటున్నారా.. కానీ ఎడమ చేతితో అవలీలగా.. అందంగా రాసేవాళ్లున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎందరో ప్రముఖులు ఎడమ చేతివాటం ఉన్నవారే. ఈ స్వభావం ఉన్నవారి వ్యక్తిత్వం విలక్షణం. ఆలోచన సరళి విభిన్నమని పరిశోధనలు రుజువు చేస్తున్నాయి. అవే వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చి పెడుతున్నాయి.

– శృంగవరపుకోట రూరల్

ప్రపంచ వ్యాప్తంగా చేపట్టిన ఒక సర్వే ప్రకారం నూటికి 10 నుంచి 12శాతం మంది ఎడమచేతి వాటం ఉన్నవారేనని ధ్రువీకరించారు. వీరు ఆలోచించే విధానం, కార్యాచరణ విభిన్నంగా ఉంటుంది. భారత ప్రధాని నరేంద్రమోది, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయ్, అమెరికా మాజీ అధ్యక్షుడు ఒబామా, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అలెగ్జాండర్, జర్మనీ నియంత హిట్లర్, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, బాలీవుడ్ స్టార్ అమితాబచ్చన్, ప్రముఖ వ్యాపారవేత్త రతన్‌టాటా, ప్రముఖ శాస్త్రవేత్తలు న్యూటన్, డార్విన్, ఐన్‌స్టీన్ తదితరులంతా ఎడమ చేతివాటం ఉన్నవారే. ఎడమచేతి వాటం ఉన్నవారు ఒకేసారి ఎక్కువ పనులు చేయగలగటం వారి ప్రత్యేకత. విభిన్న రంగాల్లో వీరు ఎదుగుతున్నట్టు తేలింది. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినప్పుడు కుడిచేతి వాటం వారికన్నా ఎడమచేతి వాటం గల వారు త్వరితగతిన కోలుకుంటారని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. వీరిలో ఎక్కువ మంది అత్యుత్తమ శాస్త్రవేత్తలుగా ఎదుగుతున్న తీరుపై నేటికీ పరిశోధనలు జరుగుతుండటం గమనార్హం. కానీ వీరు తొందరగా దురలవాట్లకు బానిసలవుతారని.. అసహనం, కోపం ప్రదర్శిస్తుంటారని కూడా పరిశోధనల్లో తేలింది. ఏటా ప్రపంచ వ్యాప్తంగా 2500 మందికి పైగా ఎడమచేయి వాటం గల వారు చనిపోతుంటారని ప్రముఖ అంతర్జాతీయ వైద్య జర్నల్స్ స్పష్టం చేశాయి. ఎడమచేయి వాటం గలవారి ఇబ్బందులపై అవగాహన కల్పించేందుకు ఏటా ఆగస్టు 13వ తేదీన 'లెఫ్ట్ హేండర్స్ డే'ను ప్రత్యేకంగా జరుపుకొంటారు. ఎడమ చేతివాటం ఉన్నవారంతా మంగళవారం అదృష్ట దినంగా భావిస్తుంటారు. కానీ కంప్యూటర్ మౌస్, కత్తెర వంటివి కుడిచేత్తో వినియోగించేలా తయారు చేయటంతో వీరు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. వీరిలో 'సినిస్ట్రో ఫోబియో' అనే భయం వెంటాడుతుంటుందని, ఎల్ఆర్ఆర్ ఎం–1 జన్యువు వల్లే ఎడమచేయి వాటానికి కారణమని అంతర్జాతీయ పరిశోధనల్లో తేలింది.

## తెలియకుండా అలవాటైంది

చిన్నప్పటి నుండి తెలియకుండానే ఎడమచేతి వాటం అలవాటైపోయింది. రాయడం మొదలుకుని పనులన్నీ కూడా ఎడమచేత్తోనే చేస్తా. రాయటంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకపోయినా కంప్యూటర్ మౌస్ ఉపయోగించటంలో చాలా ఇబ్బంది పడుతుంటాను. కానీ అనారోగ్య సమస్యలు ఎదురైతే త్వరగా కోలుకోవటం గమనించా.



ఎడమచేతితో నోట్స్ రాస్తున్న సుజన

– డబ్బ్యా సుజన, పాలిటెక్నిక్ విద్యార్థిని, శృంగవరపుకోట

## బొబ్బిలిలో లెఫ్ట్ హ్యాండర్స్ అసోసియేషన్

బొబ్బిలిలో లెఫ్ట్ హ్యాండర్స్ అసోసియేషన్ ఉంది. దీనిలో సుమారు 50మంది వరకు సభ్యులున్నారు. ఏటా ఆగస్టు 13న వీరు సమావేశమై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. గాయత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.కృష్ణమూర్తి రెండు చేతుల్తో ఒకేసారి రాయగలరు. బ్యాంకింగ్, కామర్స్, స్టేటస్టిక్స్ సబ్జెక్టును పుస్తకాలు చూడకుండా చెప్పగలరు. ఎడమ చేతివాటం ఉన్నవారిలో వ్యాపారి గెంబలి శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బేబినాయన ఉన్నారు.

– బొబ్బిలి రూరల్



టి.కృష్ణమూర్తి



గెంబలి శ్రీనివాసరావు

## ఓబీసీ అర్హత సాధనకు ఐక్యంగా పోరాడాలి

❖ శిష్టకరణ సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు



మాట్లాడుతున్న శిష్టకరణ సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు

**చీపురుపల్లి:** ఓబీసీ అర్హత సాధనకు జిల్లాలోని శిష్ట కరణాలందరూ ఐక్యంగా పోరాటం సాగించాలని కుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంపీ.తిరుపతిరావు పిలుపునిచ్చారు. పట్టణంలోని లైన్స్‌క్లబ్ హాలులో శనివారం నిర్వహించిన చీపురుపల్లి మండల శిష్టకరణ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్థికంగా వెనుకపడి ఉన్న శిష్టకరణాలకు ఓబీసీ అర్హత లేకపోవడంతో ఎన్నో సౌకర్యాలకు దూరమవుతున్నారన్నారు. ఇదే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జిల్లా వ్యాప్తంగా సమావేశాలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. మండలాల్లో ఉండే ప్రతి ఒక్కరూ సమావేశానికి హాజరైనప్పుడే డిమాండ్ల సాధనకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు సీహెచ్ త్రినాథ్ ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బి.సుధాకర్ పట్నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంపీ గౌరీశంకరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.ఆనంద్‌పట్నాయక్, చీపురుపల్లి అధ్యక్షుడు కేవీఎస్ఎన్ మూర్తి, ఉపాధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరావు, ఎల్.ప్రభాత్‌కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్‌టీఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం



జెండా అవిష్కరణలో యూటీఎఫ్ సభ్యులు

**విజయనగరం అర్బన్:** స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీఎఫ్ఐ) ఆవిర్భావ దినోత్సవం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో శనివారం ఘనంగా జరిగింది. తొలుత ఫెడరేషన్ జెండాను యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్య వ్యాపారీకరణ, కేంద్రీకరణలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. పటిష్టమైన విద్యావ్యవస్థతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి కె.శేషగిరి, సహ అధ్యక్షులు జి.నిర్మల, కోశాధికారి జె.రమేష్ చంద్రపట్నాయక్, జిల్లా కార్యదర్శి ఈశ్వరరావు, ఆడిట్ కమిటీ సభ్యులు కుసుమన్న, జీవీ ప్రసాద్, పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మూడేళ్లుగా మూలనే..!

- ☛ వినియోగంలోకి రాని అల్ట్రా సౌండ్‌స్కాన్ యంత్రం
- ☛ యంత్రం ఉన్నా రేడియాలజిస్టును నియమించని అధికారులు
- ☛ ఈఎస్ఐ డయోగ్నోస్టిక్ సెంటర్‌లో వింత పరిస్థితి
- ☛ గర్భిణులకు స్కానింగ్ కష్టాలు




ఈఎస్ఐ డయోగ్నోస్టిక్ సెంటర్



వృథాగా ఉన్న అల్ట్రాసౌండ్ స్కాన్

**విజయనగరం ఫోర్ట్:** 'పొయ్యి కిందకు ఇచ్చి పొయ్యి మీదకు ఇవ్వని' సామెత చందాన తయారయింది ప్రభుత్వం తీరు. ఈఎస్ఐ డయోగ్నోస్టిక్ సెంటర్, డిస్పెన్సరీకి మూడేళ్ల కిందట రూ.8 లక్షల విలువైన అల్ట్రా సౌండ్ స్కాన్ యంత్రాన్ని సమకూర్చారు. గర్భిణులకు స్కానింగ్ కష్టాలు తొలగుతాయని చెప్పారు. తీరా.. దానిని వినియోగించే రేడియాలజిస్టును మాత్రం ఇంతవరకు నియమించ లేదు. ఫలితం.. అల్ట్రా సౌండ్ స్కాన్ పరికరం గర్భిణులకు ఉపయోగపడడం లేదు. స్కానింగ్ కోసం ప్రయివేటు ల్యాబ్‌లను ఆశ్రయించి వ్యయప్రయాసలకు గురికావాల్సి వస్తోంది. మూడేళ్లుగా ఇదే పరిస్థితి నెలకున్నా రేడియోలజిస్టు నియామకానికి అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### త్వరలో నియమిస్తాం...

త్వరలో రేడియాలజిస్టును నియమించే అవకాశం ఉంది. రేడియాలజిస్టు రాగానే ఆల్ట్రా సౌండ్ స్కాన్ మిషన్‌ను వినియోగింలోకి తీసుకొస్తాం.

**-టి.వి.రమణయ్య, ఈఎస్ఐడయోగ్నోస్టిక్ సెంటర్ సూపరింటెండెంట్**

### వేలాది కుటుంబాలకు ఇబ్బందులు..

ఈఎస్ఐ డయోగ్నోస్టిక్ సెంటర్ పరిధిలో 19 వేల కార్మిక కుటుంబాలు ఉన్నాయి. వీరంతా వైద్య సేవల కోసం డయోగ్నోస్టిక్ సెంటర్‌నే ఆశ్రయిస్తారు. ఇందులో గర్భిణులు ప్రతి నెల 50 నుంచి 60 మంది వరకు వెళతారు. వీరిని అల్ట్రాసౌండ్ నిమత్తం రిఫరల్ ఆస్పత్రికి పంపిస్తారు. అల్ట్రాసౌండ్ నిమత్తం ప్రభుత్వం నెలకు రూ.25 వేలు నుంచి రూ.30 వేలు వరకు ఖర్చు చేస్తోంది. ప్రజాధనం భారీగా వృథావుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరేత్తినట్టు వ్యవహరిస్తోందని కార్మిక కుటుంబాలు వాపోతున్నాయి. ఏడాదికి రూ.లక్షకుపైగా నిధులు ప్రయివేటు పరం అవుతున్నా పట్టించికునే నాథుడే కరువయ్యాడని విమర్శిస్తున్నాయి.

## పార్శిల్ రవాణాలో ఆన్‌లైన్ ట్రాకింగ్ సౌకర్యం

❖ ఆర్టీసీ డిప్యూటీ సీటీఎం వరప్రసాద్



కాంప్లెక్స్‌లో వినియోగదారులకు పార్శిల్ అందజేస్తున్న ఆర్టీసీ డిప్యూటీ సీటీఎం వరప్రసాద్

**విజయనగరం అర్బన్:** ఆర్టీసీలో అమలులోకి వచ్చిన పార్శిల్ రవాణా (కార్గో) వ్యవస్థలో ఆన్‌లైన్ ట్రాకింగ్ సౌకర్యాన్ని త్వరలో ప్రవేశ పెడుతున్నట్టు ఆర్టీసీ డిప్యూటీ సీటీఎం ఎన్‌వీఎస్ వరప్రసాద్ వెల్లడించారు. స్థానిక కాంప్లెక్స్ ఆవరణలోని పార్శిల్ విభాగాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని నెలల కిందట సంస్థ ప్రవేశపెట్టిన వస్తు రవాణా వ్యవస్థలో అత్యాధునికి సదుపాయాలను వినియోగదారులకు అందజేసేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ప్రస్తుతం ఈ సేవలను ప్రైవేటు సంస్థ ఏఎన్ఎల్‌తో ఒప్పందం చేసుకొని నిర్వహిస్తున్నామని, ఆ ఒప్పందం ఈ నెల 25వ తేదీతో పూర్తవుతుందన్నారు. సంస్థ సొంతంగా ఈ వ్యవస్థను ఏర్పాటు చేసుకుని సమాంతరంగా వస్తు రవాణా సేవలను అందజేస్తామన్నారు. ఇప్పటికే ఈ సేవలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించి వినియోగదారుల మన్ననలు అందుకున్నామన్నారు. తాజాగా కంప్యూటరీకరణ చేసి పార్శిల్ ఎక్కడ ఉంది, గమ్యస్థానానికి ఎంత సమయం పడుతుంది వంటి అంశాలను ఎప్పటికప్పుడు వినియోగదారులు తెలుసుకునేలా ఆన్‌లైన్ ట్రాకింగ్ సౌకర్యం కల్పించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశామన్నా రు. ఇది రెండు మూడు రోజుల్లో అమలులోకి వస్తుందని తెలి పారు. ఆయన వెంట పార్శిల్ విభాగం మేనేజర్ ఎం.సన్యాసిరావు, డిపో మేనేజర్ ఎన్‌వీ వేణుగోపాల్ పాల్గొన్నారు.

## బాడంగిలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం




బొబ్బిలిలో ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న సీఐ

**బొబ్బిలి( బాడంగి):** అఖిల భారత స్టూడెంట్స్ ఫెడరేషన్ 82వ ఆవిర్భావ దినోత్సవం బొబ్బిలి విద్వాన్ డిగ్రీ కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. బొబ్బిలి సీఐ వై.రవి సంస్థ జెండాను ఆవిష్కరించారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. విద్యార్థులంతా ఐక మత్యంతో మెలగి సంఘానికి మంచి పేరుతేవాలని హితవు పలికారు. విద్యార్థులు సత్ప్రవర్తనతో నడుచుకోవాలని సూచించారు. సంస్థ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల సమస్యలపరిష్కారమే ఏఐఎస్ఎఫ్ అంతిమ లక్ష్యమన్నారు. ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటాలు సాగిస్తామన్నారు. కార్యక్రమంలో డివిజనల్ అధ్యక్ష, కార్యదర్శులు నాగభూషణ్, సీహెచ్ మహేష్, వేంకటేష్, సత్యనారాయణ, శేఖర్, అచ్యుతరావు, కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంగ్లపై భయాన్ని పోగొట్టాలి

❖ ఎస్ఎస్ఏ విశాఖపట్నం పీఓ శివప్రసాద్



మాట్లాడుతున్న ఎస్ఎస్ఏ పీఓ

**నెల్లిమర్ల:** కేజీబీవీ బాలికల్లో ఆంగ్లమాధ్యమంపై భయాన్ని దూరం చేయాలని సర్వ శిక్షా అభియాన్ విశాఖపట్నం పీఓ శివప్రసాద్, విజయనగరం పీఓ లక్ష్మణరావులు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 33 కస్తూరిబా బాలికల పాఠశాలల సీఆర్‌టీలకు నెల్లిమర్ల కేజీబీవీలో శనివారం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా పీఓలు మాట్లాడుతూ ఈ ఏడాది మొట్టమొదటి సారిగా కేజీబీవీ బాలికలు పదోతరగతి పరీక్షలను ఆంగ్లమాధ్యమంలో రాయనున్నారన్నారు. ప్రతి బాలిక ఆంగ్లపై పట్టుసాధించాలా తీర్చిదిద్దాలన్నారు. వారిలో ప్రాథమిక భాషా నైపుణ్యాలను పెంపొందింపజేయాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలన్నారు. పాఠశాల ప్రత్యేకాధికారి ఎ.సుజాతకుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రిసోర్సుపర్సన్లు మధుసూదనరావు, కైలాసరావులు సీఆర్‌టీలకు శిక్షణ ఇచ్చారు.

# సమస్యల నివేదన

- ❖ రెవెన్యూ ఉద్యోగులకు ప్రత్యేక గ్రీవెన్స్‌సెల్ నిర్వహణ
- ❖ కలెక్టర్, జేసీలకు అర్జీలు అందజేసిన రెవెన్యూ ఉద్యోగులు
- ❖ సమస్యలు పరిష్కరిస్తామని అధికారుల హామీ



కలెక్టర్‌కు రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న సంఘ అధ్యక్షుడు తాడ్డి గోవింద

**విజయనగరం గంటస్తంభం:** రాష్ట్రంలోనే తొలిసారిగా రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి విజయనగరం కలెక్టరేట్‌లో శనివారం ఉదయం గ్రీవెన్స్‌సెల్ నిర్వహించారు. దీనికి వినతులు వెల్లువెత్తాయి. ఉద్యోగులు తమ సమస్యలను కలెక్టర్ వివేక్‌యాదవ్, జేసీ శ్రీకేష్ బి.లఠ్కర్‌కు వివరించారు. పరిష్కరించాలని వేడుకున్నారు. గ్రీవెన్స్‌సెల్‌లో వీఆర్వో, వీఆర్‌ఏ, అటెండర్లు, జూనియర్, సీనియర్ సహాయకులు, డీటీ, తహసీల్దారు, ఆపై కేడరు ఉద్యోగులు అందజేసిన అర్జీలను కలెక్టర్, జేసీలు స్వీకరించారు. ఇందులో భాగంగా ఏపీ రెవెన్యూ సర్వీసెస్ సంఘం జిల్లా అధ్యక్షుడు తాడ్డి గోవింద, రాష్ట్ర సంఘం సహాధ్యక్షుడు పేడాడ జనార్దనరావులు రెవెన్యూ ఉద్యోగుల సర్వీసు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. డీటీలకు తహసీల్దార్లుగా పదోన్నతి కల్పించాలని, సీనియర్ డీటీలను హెచ్‌డీటీలుగా నియమించాలని, కోర్సు చేయని సీనియర్ అసెస్టింట్‌లను ఆర్‌ఐలుగా నియమించాలని, వీఆర్వో, వీఆర్‌ఏలకు, జూనియర్ సహాయకులకు సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పించాలని కోరారు. ఎన్నికల డీటీలకు మూడు నెలల వేతన బకాయిలను చెల్లించాలని కోరారు. తహసీల్దార్లకు కార్యాలయ నిర్వహణ ఖర్చులకు ఇబ్బందిగా ఉందని, మీసేవ కమిషను నిధులను వారి ఖాతాలకు జమ చేయాలని కోరారు. తహసీల్దార్లు అద్దె వాహనాలకు నిధులు విడుదల చేయాలన్నారు. గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు ఎం.సింహాచలం, గౌరవాధ్యక్షులు కొట్నాన శ్రీనివాసరావు మరో వినతిపత్రం ఇచ్చారు. వీఆర్వో సర్వీసు క్రమబద్ధీకరించాలని, అర్హత ఉన్న వీఆర్వోలను సీనియర్ అసిస్టెంట్లుగా నియమించాలని కోరారు. సస్పెన్షన్‌లో ఉన్న వీఆర్వోలపై విచారణ వేగంగా పూర్తి చేసి పోస్టింగ్‌లు ఇవ్వాలని విన్నవించారు. ప్రకృతి వైపరీత్యాలు మినహా ప్రభుత్వ సెలవు దినాల్లో సమావేశాలు జరపకుండా ఆదేశాలివ్వాలని కోరారు.

### పరిష్కారానికి చర్యలు

ఉద్యోగులు ఇచ్చిన వినతిపత్రాలు పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివేక్‌యాదవ్ అన్నారు. ఈ రోజే కాకుండా ఎప్పుడైనా రెవెన్యూ ఉద్యోగులు వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చునన్నారు. సాధ్యమైనంత వరకు పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు. అంతా కుటుంబంలా కలిపి పని చేసి శాఖకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో ఆర్.ఎస్.రాజ్‌కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విజయవలస

- వాలీబాల్ క్రీడలో జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేస్తున్న కొత్తవలస శిక్షకులు
- ఇక్కడ శిక్షణ పొంది ఉత్తమంగా రాణిస్తున్న క్రీడాకారులు

**కొత్తవలస రూరల్:**

వాలీబాల్ గ్రామీణ క్రీడాకారులకు అత్యంత ఇష్టమైన ప్రాణప్రదమైన ఆటగా పేరొందింది. క్రికెట్ కంటె కూడా గ్రామాల్లో వాలీబాల్‌కే ఆదరణ ఎక్కువ. సంక్రాంతి సంబరాలు, గ్రామ దేవతల పండగలు వచ్చాయంటే జిల్లాలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వాహకులు డై అండ్ నైట్ మ్యాచ్‌లు కూడా జరుపుతుంటారు. ఈ క్రీడలో ఉత్తమంగా రాణించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉద్యోగాలు కూడా సాధించిన వారు ఉన్నారు. వారే ఉద్యోగాలు చేస్తూ జాతీయ స్థాయిలో వాలీబాల్ క్రీడాకారులకు శిక్షణ ఇస్తుంటారు.



### ఆనందంగా ఉంది..

నెల్లూరులో జరిగిన మినీ ఇంటర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ వాలీబాల్ పోటీల్లో బంగారు పతకం సాధించడం ఆనందంగా ఉంది. జాతీయ స్థాయిలో శిక్షణకు ఆల్ రౌండర్‌గా ఎంపిక చేశారు. ఈ గొప్ప అవకాశాన్ని సాధించడంలో అసోసియేషన్ కోచ్‌లు ఎంతో సాయం చేశారు.

– **ముమ్మన తేజ**, దెందేరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థి



సాధించిన పతకాలతో క్రీడాకారులు, పక్కనే పీడీలు



### లిబిరోగా ఎంపికయ్యా..

రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయనగరం జట్టు తరపున ఏపీ టీంకు ప్రాతినిధ్యం వహించా. ఉత్తమంగా రాణించి లిబిరోగా ఎంపికయ్యా. అక్కడి ఎమ్మెల్యే రూ.5వేలు ప్రోత్సాహకంగా అందించారు. నేను జాతీయ వాలీబాల్ శిక్షణకు ఎంపికయ్యానంటే దానికి కారణం కొత్తవలస వాలీబాల్ అసోసియేషన్‌దే.

– **సింగంపల్లి నితిన్**, మంగళపాలెం సెయింటెన్స్ విద్యారి

### కొత్తవలసకు ప్రత్యేక స్థానం..

జిల్లాలో వాలీబాల్ పేరు చెబితే టక్కున గుర్తుకు వచ్చే పేరు కొత్తవలస. నిజానికి వాలీబాల్ క్రీడలోజిల్లాకు ప్రాచుర్యం తీసుకోవడంలో కొత్తవలస క్రీడాకారులు చేసిన కృషి ఎనలేనిది. దాంతో పాటు ఎల్‌కోట, ఎస్‌కోట మండలాల్లో కూడా ఈ ఆటకు మంచి ఆదరణ ఉంది. ఇక్కడ వివిధ సందర్భాల్లో రాష్ట్ర స్థాయి పోటీలు విరివిగా జరుగుతుంటాయి. ప్రస్తుతం కొత్తవలసలో జాతీయ క్రీడాకారుడు గవర సూరిబాబు, వాలీబాల్ మండల అసోసియేషన్ అధ్యక్షుడు జి.మహేంద్ర, జిల్లా అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు గొరపల్లి శివ, జిల్లా అధ్యక్షుడు కె.కృష్ణంరాజు, కార్యదర్శి భగవాన్ దాస్ తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ శిబిరాలు కొనసాగుతున్నాయి. ఇక్కడ శిక్షణ పొందిన వారంతా జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు. రాష్ట్ర స్థాయి జట్టులో కూడా కొత్తవలసలో శిక్షణ పొందిన వారే ఎక్కువగా ఉంటున్నారు. ఎక్కువ టైటిళ్లు సాధిస్తూ జిల్లా పేరును ఇనుమడింప చేస్తున్నారు. శాప్ అధి కారులు కూడా ఇదే చెబుతున్నారు. జట్టులో కొత్తవలసలో శిక్షణ పొందిన వారే బాగా రాణిస్తున్నారని పేర్కొంటున్నారు.

### జిల్లాకు 3 బంగారు పతకాలు..

ఈ ఏడాది కొత్తవలసలో శిక్షణ పొందిన ఆంధ్ర జట్టు 26 ఏళ్ల తర్వాత బంగారు పతకం సాధించి రికార్డును తిరగరాసింది. ఈ నెల 3 నుంచి 6 వరకు నెల్లూరులోని ఓజిలిలో జరిగిన ఏపీ మినీ ఇంటర్ డిస్ట్రిక్ట్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో జిల్లాకు మూడు బంగారు పతకాలు సాధించి పెట్టి జాతీయ స్థాయి శిక్షణకు ఎంపికైన వారిలో కొత్తవలసకు చెందిన ఇద్దరు క్రీడాకారులు ఉండడం విశేషం.

## మరుగుదొడ్ల శుభ్రతే ముఖ్యం

- కలెక్టరేట్‌లోని మరుగుదొడ్ల నిర్వహణపై కలెక్టర్ వివేక్ యాదవ్

**విజయనగరం గంటస్తంభం:** కలెక్టరేట్‌లో మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై కలెక్టరు వివేక్‌యాదవ్ తీవ్ర అంసతృప్తితో ఉన్నారు. నిర్వహణ మెరుగుపరుచుకోని శాఖలపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. మరుగుదొడ్లు శుభ్రంగా లేని కార్యాలయాలను బయటకు పంపించేస్తామని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కలెక్టరేట్ సముదాయంలో ఉన్న మరుగుదొడ్ల నిర్వహణపై బయట నుంచి వచ్చేవారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఇటీవల జరిగిన అధికారుల సమావేశంలో కలెక్టరు వివరించారు. తక్షణం మెరుగు పరచాలని ఆదేశించారు. అయితే పలుశాఖల అధికారులు పాటించక పోవడంతో మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కలెక్టరేట్‌లో మరుగుదొడ్ల పరిస్థితిపై డీఆర్వో ఆర్‌ఎస్.రాజ్‌కుమార్, ఇతర అధికారుల వద్ద ఆరా తీశారు. ఇంకా అదే పరిస్థితి ఉందనడంతో తీవ్రంగా హెచ్చరించారు. కలెక్టరేట్‌లో ఉన్న మరుగుదొడ్లను 15 శాఖలకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 14 లోగా మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఇకపై కూడా వాటిని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ప్రయాణికుల విశ్రాంతి గదులు ప్రారంభం



ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

**పార్వతీపురం టౌన్:** పార్వతీపురం పట్టణంలో బెలగాం రైల్వే స్టేషన్‌లో నూతనంగా నిర్మించిన ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని శనివారం కేంద్ర రైల్వే మంత్రి సురేష్ ప్రభు ఢిల్లీ నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ రైల్వే సేవలను సామాన్యులకు చేరువయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఇప్పటికే ప్రధాన రైల్వే స్టేషన్లలో వైఫై సేవలు అందుబాటులో తెచ్చామని పేర్కొన్నారు. ఢిల్లీ నుంచి రిమోట్ ద్వారా ఆయన వీటిని ప్రారంభిస్తే స్థానిక ప్రజా ప్రతినిధులు ఇక్కడ నుంచి వ్యవహారాల్ని పర్యవేక్షించారు. అనంతరం ఎమ్మెల్సీ డి.జగదీష్ మాట్లాడుతూ విశాఖ నుంచి అమరావతికి శతాబ్ది ఎక్స్ ప్రెస్‌ను నడపాల్సిందిగా ఏడీఆర్‌ఎం అజయ్ ఆరోరాను కోరారు. పార్వతీపురంలో కూడా వైఫై సేవలు కల్పించాలచాలని, ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ తరహాలో రాయఘడ వరకు నడపాలన్నారు. ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ బొబ్బిలి, సాలూరు రైలు బస్సును పునరుద్ధరించాలని కోరారు. ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు మాట్లాడుతూ రైల్వే స్టేషన్‌ను ఆదర్శ రైల్వే స్టేషన్‌గా మార్చాలన్నారు. ఇటీవల వరదలకు కూలిపోయిన వంతెనను వేగంగా మార్చాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, రైల్వే డివిజనల్ ఇంజినీర్ విష్ణుమూర్తి, రైల్వే బోర్డు మెంబర్ ద్వారపురెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య ఉద్యమాలు చేపట్టాలి

- కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు జి అప్పలసూరి



నూతన కమిటీని ఎన్నుకుంటున్న సభ్యులు

**విజయనగరం పూల్‌బాగ్:** ఏపీ మోడల్ స్కూల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు చేపట్టాలని కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు జి అప్పలసూరి కోరారు. మంగళవారం కెఎల్ పురంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఏపీ మోడల్ స్కూల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. దీనిలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జీఓ విడుదల చేసి వాటి అమలుకు చిత్తశుద్ధి చూపడం లేదన్నారు. సమావేశం అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా జి.అప్పలసూరి, అధ్యక్షుడుగా బి.శంకర్రావు, ఉపాధ్యక్షుడుగా ఎస్.సురేష్, పి.కిషోర్, ప్రధాన కార్యదర్శిగా ఎ.రాజేష్, సహాయ కార్యదర్శులుగా ఎం.లావణ్య, వి.రమణ, కోశాధికారిగా ఎం.రమేష్‌కుమార్, కమిటీ సభ్యులుగా ఎస్.కోటేశ్వరరావు, బి.ఎర్రి నాయుడు, డి.రాజా, ఎం.రమణ, రమేష్, అప్పలనాయుడు, సింహాచలం, నవజీవన్, ఆర్.తిరుపతిరావులను ఎన్నుకున్నారు.

## బిందు సేద్యంతో నీటి ఆదా




బిందు సేద్య విధానంలో వేసిన జొన్న పంటను పరిశీలిస్తున్న ఆత్మ పీడీ ఆశాదేవి

**గరుగుబిల్లి (కురుపాం) :** బిందు సేద్య విధానంలో సాగు చేయడం వల్ల సాగు నీటి ఆదా అవుతుందని ఆత్మ పీడీ ఆశాదేవి తెలిపారు. శనివారం గరుగుబిల్లి మండలంలోని గొట్టివలస, లఖనాపురం గ్రామాల్లో బిందుసేద్యం విధానంలో వేసిన పంటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా బిందుసేద్యంతో మొక్కజొన్న, పామాయిల్ పంటల సాగులో సస్యరక్షణ, ఎరువుల యాజమాన్యం అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ పీఎంఎస్‌వై పథకంలో భాగంగా రైతులకు సూక్ష్మ నీటి సాగు పథకాలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు సబ్సిడీపై బిందు, తుంపర సేద్యం పరికరాలను ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. సూక్ష్మ నీటి సేద్యంపై జిల్లా అంతటా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఏపీడీ కె.మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

## మురుగు 'రాజకీయం'...?

- వైఎస్సార్ సీపీ కార్యకర్త ఇంటి ముందు డ్రైనేజీ కప్పేసిన టీడీపీ కార్యకర్తలు
- ఎంపీడీఓ, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం

**విజయనగరం ఫోర్ట్:** అధికార పార్టీ నేతల అరాచకాలకు అడ్డుఅదుపు లేకుండా పోతుంది. తమ మాట వినకపోతే ఏం చేయడానికి అయినా వెనుకాడడం లేదు. వైఎస్సార్ సీపీ అనుచరులను, అనుయాయులను ఏదో రకంగా ఇబ్బందులకు గురి చేస్తూనే ఉన్నారు. అధికారులు, పాలకులు కూడా వారికి వంతు పాడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరిస్థితి చూసిన సామాన్యులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక అవస్థలు పడుతున్నారు. గంట్యాడ మండలం పెద వేమలి గ్రామంలో మూడో వార్డు పరిధిలోని వైఎస్సార్ సీపీ కార్యకర్త పొటుపురెడ్డి గోపి నివాసం ఉంటున్నారు. ఈ వార్డులో ఆరేళ్ల క్రితం సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మించారు. కానీ నెల రోజుల క్రితం టీడీపీ కార్యకర్తలు ఆ కాలువను కప్పేశారు. దీనిపై గోపి పంచాయతీ కార్యదర్శికి, ఎంపీడీఓకు, కలెక్టర్‌కు లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. కానీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదు. మరోవైపు బాధితుడు తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు చెబుతున్నారు. మరుగు నిల్వలు బయటకు పోక తాము పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదని పేర్కొంటున్నారు. అయితే తాను చెప్పేంతవరకు ఆ డ్రైనేజీ జోలికి వెళ్లొద్దని ఓ అధికార పార్టీకి చెందిన నేత అధికారులకు హుకుం జారీ చేసినట్లు సమాచారం. దాంతో అధికారులు ఎవరూ అటు వైపు వెళ్లడం లేదు. విషయంపై గంట్యాడ ఎంపీడీఓ రవికుమార్‌ను వివరణ కోరగా సమస్య తన దగ్గరికి వచ్చింది. విచారణ జరిపించాల్సిందిగా ఈఓపీఆర్‌డీని ఆదేశించాను. త్వరలోనే ఆ విషయంపై వాకబు చేస్తాను. రెండు మూడు రోజుల్లో తాను కూడా గ్రామానికి వెళ్తానన్నారు.



వైఎస్సార్ సీపీ కార్యకర్త ఇంటి ముందు కాలువను కప్పేసిన దృశ్యం

## సీఎం స్పందించేవరకు ఉద్యమం తప్పదు



మాట్లాడుతున్న చనమళ్ల ప్రసాదరావు

**బొబ్బిలి(బాడంగి):** తెలగ కులస్థులకు రిజర్వేషన్లు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన తేదీ ప్రకటించేంతవరకు ఉద్యమం తప్పదని జిల్లా తెలగ సంక్షేమ సంఘ అధ్యక్షుడు చనమళ్ల ప్రసాదరావు పేర్కొన్నారు. స్థానిక తెలగ సంఘం కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఎప్పటిలోగా సీఎం అసెంబ్లీలో తెలగ కులస్థుల రిజర్వేషన్‌పై తీర్మాణం పెడతారో స్పష్టమైన తేదీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. గతనెలలో జరిగిన మంత్రి వర్గ సమావేశంలో తెలగ కులస్థులకు రాజకీయ రిజర్వేషన్ ఇవ్వడం జరగదని, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తున్నామని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో పలువురు తెలగ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల్లోకి ప్రభుత్వ పథకాలు



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే నారాయణస్వామి

**విజయనగరం రూరల్:** ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని నెల్లిమర్ల ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి నాయుడు అన్నారు. విజయనగరం మండలం దుప్పాడలో జరుగుతున్న తెలుగు దేశం పార్టీ నాయకత్వ శిక్షణ శిబిరానికి శనివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వార్డు స్థాయి నుంచి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం టీడీపీ కార్యకర్తలకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో శిక్షణ శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు, అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కనులపండువగా శ్రీకృష్ణాష్టమి

విజయనగరం అర్బన్:

పట్టణంలోని వివిధ ప్రైవేట్ విద్యాలయాల్లో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్థానిక శ్రీచైతన్య పాఠశాల ప్రాంగణంలో శ్రీకృష్ణుడికి సంబంధించిన ఆధ్యాత్మకగాథను నృత్య ప్రదర్శన ద్వారా తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్ కోరాడ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**– నారాయణ స్కూల్‌లో..**

పట్టణంలోని రింగ్‌రోడ్డులో గల నారాయణ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. పలువురు విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. అనంతరం సంప్రదాయ వస్త్రధారణ పోటీలు నిర్వహించారు. అలాగే ఉట్టికొట్టే సంబరంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగవద్గీతలోని పలు ఘట్టాలు.. శ్రీకృష్ణుడి జన్మవృత్తాంతాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ శేషు, ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపాల్ గిరిజా ప్రసన్న, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**రవీంద్ర భారతి స్కూల్‌లో..**

: పట్టణంలోని రవీంద్రభారతి స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీకృష్ణ అవతార వృత్తాంతాన్ని, భగవద్గీత సారాంశాన్ని తెలియజేసే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ డి.శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**పీఎస్ఆర్ పాఠశాలలో..**

**విజయనగరం రూరల్:** పట్టణ పరిధిలోని రింగురోడ్డు వద్ద ఉన్న పీఎస్ఆర్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. విద్యార్థులు బాలకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. అలాగే ఉట్టికొట్టే సంబరంలో విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



అర్బన్: రింగ్‌రోడ్డు నారాయణ స్కూల్‌లో గోపికల నడుమ ఉట్టుకొడుతున్న బాలగోపాలుడు



అర్బన్: విచిత్ర వేషధారణలో రవీంద్రభారతి స్కూల్ విద్యార్థులు



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

## సాక్షి సినిమా

హిమగిరి - గౌతమ్‌నంద
సప్తగిరి -లై
లీలామహల్ - జయ జానకి నాయక
రంజని - ఫిదా
శివరంజని - జయ జానకి నాయక
ఎన్‌సీఎస్ - లై
న్యూపూర్ణ -నేనే రాజు నేనే మంత్రి
ఆదిత్య - నేనే రాజు నేనే మంత్రి
కృష్ణా -జయ జానకి నాయక
ఐనాక్స్ : నిన్నుకోరి
శమంతకమణి
జగ్గాజాస్
వార్ ఫర్ ద
ప్లానెట్ ఆఫ్ ఏప్స్
పటేల్ సర్

## గ్యాస్ సమాచారం

| గ్యాస్ ఏజెన్సీ | బుక్ చేసిన తేదీ | డెలివరీతేదీ |
|---|---|---|
| సాయి హెచ్‌పీ(234523) | 13 | 15 |
| ఎన్‌సీఎస్ (224177) | 13 | 15 |
| ఎన్‌వీఆర్ (225810) | 11 | 15 |
| శ్రీనివాస(224301) | 11 | 15 |

## రైతుబజారు ధరలు (శనివారం)

| కూరగాయలు | ధర | | |
|---|---|---|---|
| వంగ(తెలుపు) | రూ.30 | ఉల్లిపాయలు | రూ.29 |
| వంగ(నలుపు) | రూ.25 | బంగాళాదుంపలు | రూ.10 |
| టమాటా దేశవాళీ | రూ.44 | అల్లం | రూ.54 |
| టమాటా హైబ్రిడ్ | రూ.37 | పచ్చిమిర్చి | రూ.48 |
| బెండ | రూ.24 | వెల్లుల్లి | రూ.46 |
| కాకర | రూ.27 | గోరుచిక్కుడు | రూ.32 |
| బీర | రూ.27 | మునక్కాడలు | రూ.60 |
| క్యాబేజీ | రూ.24 | కాప్సికమ్ | రూ.55 |
| పొడుగు చిక్కుడు | రూ.33/38 | కీరదోస | రూ.22 |
| బరబాటి | రూ..–– | నక్కదోస | రూ.23 |
| క్యారట్ | రూ 34 | కంద | రూ.28 |
| దొండ | రూ.30 | చామ | రూ.22 |
| బీట్‌రూట్ | రూ.34 | పొటల్స్ | రూ.35 |
| | | ఆగాకరకాయలు | రూ.44/76 |

# కొనుగోలుదారులకు ప్రశ్నించే హక్కు



కొలుగోలుదారులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**విజయనగరం పూల్‌బాగ్:** పెట్రోల్ బంకుల్లో నాణ్యతా ప్రమాణాల పై ప్రశ్నించే హక్కు కొనుగోలుదారులకు ఉందని పట్టణానికి చెందిన ఈశ్వర్ ఏజెన్సీస్ డీలర్ ఎం. ఈశ్వరరెడ్డి అన్నారు. హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ అధికారుల ఆదేశాల మేరకు శనివారం స్థానిక మయూరీ జంక్షన్‌లో పెట్రోల్ బంకులో కొలత, నాణ్యత, ప్రమాణాలపైకొనుగోలుదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినియోగదారులు పెట్రోలు కొనుగోలు చేసినపుడు ఆ రోజుకు అమలులో ఉన్న ధర, పెట్రోల్ రీడింగ్‌ను పరిశీలించాలన్నారు. అనుమానం వచ్చిన వారికి లీటర్, ఐదు లీటర్ల కొలత పాత్రలను బంకుల వద్ద అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌పీసీఎల్ ఏరియా ప్రాంతీయ వాణిజ్య అధికారి సంజీవరావు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్ట్ దుకాణాలు నిర్వహించరాదు..

**విజయనగరం రూరల్:** బెల్ట్ దుకాణాలు నిర్వహించరాదని ఎక్సైజ్ సిబ్బంది చెబుతున్నారు. ఈ మేరకు విజయనగరం ఎక్సైజ్ స్టేషన్ 1,2 ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తే ఆరునెలల జైలు శిక్ష విధిస్తామన్నారు. అలాగే రౌడీషీట్ తెరడం వల్ల భవిష్యత్‌లో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ స్టేషన్ల సీఐలు కృష్ణారావు, కామేశ్వరరావు, ఎస్సైలు, కానిస్టేబుళు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

## ఘనంగా జెడ్పీ చైర్‌పర్సన్ జన్మదినం

**విజయనగరం ఫోర్ట్:** జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శోభ స్వాతిరాణి జన్మదిన వేడుకులు ఆమె నివాసంలో శనివారం ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యులు, పిల్లలు మధ్య ఆమె కేక్ చేసి వేడుకులు జరుపుకున్నారు. కార్యక్రమంలో శోభ హైమావతి, జి.గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## నిత్యం దైవనామస్మరణ చేయాలి



సభలో మాట్లాడుతున్న స్వామీజీ

**విజయనగరం పూల్‌బాగ్:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత భావాన్ని అలవర్చుకోవాలని నిత్య దైవనామ స్మరణ సమితి వ్యవస్థాపకుడు నారాయణ స్వామీజీ అన్నారు. శనివారం స్థానిక టీటీడీ కల్యాణ మండపం ఆవరణలో టీటీడీ భక్తభజన మండలి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధ్యాత్మికతతోనే మానసిన ప్రశాంతత ఉంటుందన్నారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు స్వప్నహైందవి, ఉమాశంకర్‌పాల్గొన్నారు.

## 'సర్దుబాటు, సహనంతోనే బంధం'



**విజయనగరం పూల్‌బాగ్:** భార్యాభర్తలు ఒకరినొకరు అర్థం చేసుకుని సర్దుబాటు, సహనంతో మెలిగితేనే బంధం బలపడుతుందని ప్రముఖ సైకాలజిస్ట్ ఎన్‌వీఎస్ సూర్యనారాయణ తెలిపారు. శనివారం స్థానిక పద్మావతినగర్‌లోని మహిళా పోలీస్‌స్టేషన్‌లో స్టేషన్ హౌజ్ ఆఫీసర్ డీఎస్పీ కుమారస్వామి ఆధ్వర్యంలో ఫ్యామిలీ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకరికొకరు అర్థం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మహిళా సైకాలజిస్ట్ జి. హిమబిందు, హెచ్‌సీ బీవీ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

## మాదిరి ప్రశ్నలు

1 రక్త సంబంధం లేదా వారసత్వం ద్వారా పౌరసత్వాన్ని పొందడాన్ని ఏమంటారు?
1) జస్‌సోలి 2) జస్ సాంగ్వునిస్
3) హెరిడిటరీ 4) హెరిటోజెనిస్

2 భారత రాజ్యాంగంలో ఓట్-ఆన్-అకౌంట్ గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 112 2) 113 3) 116 4) 117

3 అవిశ్వాస తీర్మానంపై పక్షులు వేసే ఓటును ఏమంటారు?
1) కాన్ఫిడెన్స్ ఓటు 2) సపోర్టింగ్ ఓటు
3) బిలీవబుల్ ఓటు 4) ట్రస్ట్ ఓటు

4 'పార్లమెంట్ 'రిసెస్'లో ఉంది' అంటే..?
1) పార్లమెంట్ సమావేశంలో ఉంది
2) పార్లమెంట్ సమావేశంలో లేదు
3) లోక్‌సభ ఎన్నికల సందర్భం
4) లోక్‌సభ రద్దయి ఉండటం

5 దేని గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'సెఫాలజీ' అంటారు?
1) ఎన్నికలు
2) నేరమయ రాజకీయాలు
3) రాజకీయాలు 4) రాజకీయ పార్టీలు

6 ఏదైనా అంశంపై శాసనం చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరడం అనేది ఏ విధానానికి సంబంధించింది?
1) కమ్యూనిస్ట్ ప్రభుత్వ విధానం
2) నియంతృత్వ ప్రభుత్వ విధానం
3) రాచరిక ప్రభుత్వ విధానం
4) ప్రత్యక్ష ప్రజాస్వామ్య విధానం

7 'స్నాప్ పోల్' అనేది ఏ తరహా ఎన్నిక?
1) సాధారణ ఎన్నిక 2) ఉప ఎన్నిక
3) మధ్యంతర ఎన్నిక 4) పైవేవీకావు

8 రాజకీయ పార్టీలు జారీ.చేసే 'విప్' స్వభావం ఎలాంటిది?
1) ఆజ్ఞాపరమైంది 2) విన్నపం లాంటిది
3) మర్యాద పూరితమైంది
4) తిరస్కరణపరమైంది

9 ప్రతిపక్షాలు 'టోకెన్ కోత' పేరుతో కోత తీర్మానాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ప్రతిపాదిత బడ్జెట్‌లో ఎంత తగ్గించాలని కోరవచ్చు?
1) రూ. 1 2) రూ. 100
3) ప్రతిపక్ష పార్టీ నిర్ణయించిన మొత్తం
4) అధికార పార్టీ నిర్ణయించిన మొత్తం

1 యుద్ధం లాంటి అత్యవసర సందర్భంలో ప్రభుత్వానికి అవసరమైన ఖర్చుకు పార్లమెంట్ నామమాత్రపు అనుమతితో చేసే వ్యయాన్ని ఏమంటారు?
1) ఓట్-ఆన్- క్రెడిట్
2) ఓట్-ఆన్-అడ్వాన్స్
3) ఓట్-ఆన్-ఎమర్జెన్సీ
4) ఓట్-ఆన్-ప్రివెన్షన్

1 'మెయిడెన్ స్పీచ్' అంటే..?
1) సుదీర్ఘంగా ప్రసంగించడం
2) ప్రజా ప్రతినిధి పదవీకాలంలో ఒకే ఒకసారి ప్రసంగించడం
3) తొలిసారి ఎన్నికైన వ్యక్తి మొదటిసారి చట్ట సభల్లో ప్రసంగించడం
4) పూర్తి సాక్ష్యాలు చూపుతూ ప్రసంగించడం

1 ప్రశ్నోత్తరాల (క్వశ్చన్ అవర్) సమయంలో సభ్యులు అడిగే ప్రశ్నలు ఎన్ని రకాలు?
1) 2 2) 3 3) 4 4) 5

1 పార్లమెంట్ సమావేశాల్లో మధ్యాహ్నం 1 గంటలకు ప్రారంభమయ్యే 'శూన్య సమయం' అనేది?
1) రాజ్యాంగం ప్రకారం అవతరించింది
2) పార్లమెంట్ రూల్స్ ప్రొసిజర్ ప్రకారం అవతరించింది
3) శాసనం ప్రకారం అవతరించింది
4) పార్లమెంట్ స్వతహాగా ప్రారంభించింది

1 కింది వాటిలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి 5 మంది సభ్యుల మద్దతు అవసరం లేనిది ఏది?
1) వాయిదా తీర్మానం
2) సావధాన తీర్మానం
3) అవిశ్వాస తీర్మానం
4) ప్రభుత్వంపై ప్రవేశపెట్టే అభిశంసన తీర్మానం

1 'బఫర్ స్టేట్' అంటే..? 5
1) యుద్ధాన్ని కోరుకునే దేశం
2) శాంతిని కోరుకునే దేశం
3) రెండు పెద్ద దేశాల మధ్య ఉన్న చిన్న తటస్థ దేశం
4) అస్థిర ప్రభుత్వం ఉన్న దేశం

1 రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్ ఏది?
1) 71 2) 72 3) 171 4) 172

1 ఫ్రెంచ్ భాషా పదం 'లేజీఫేర్' అంటే?
1) ఎక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
2) తక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
3) ప్రభుత్వం లేని దేశం
4) జాతీయ ప్రభుత్వం ఉన్న దేశం

1 'ఒక వ్యక్తిని తనకు తాను వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని బలవంతం చేయరాదు' అనేది..?
1) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
2) డ్యూ ప్రొసెస్ ఆఫ్ లా
3) డబుల్ జియోపార్డీ
4) ఎక్స్ పోస్ట్ ఫాక్టో లా

1 దక్షిణాఫ్రికాలో నల్ల జాతి వారి పట్ల శ్వేత జాతీయులు ఆధిపత్యం చలాయించడాన్ని ఏమంటారు?
1) డెమోగాగ్ 2) జెనోసైడ్
3) అసీలమ్ 4) అపార్థీడ్

2 'అసైలమ్' అంటే..? 0
1) రాజకీయ బహిష్కరణ
2) దేశ బహిష్కరణ
3) రాజకీయ ఆశ్రయం
4) దేశద్రోహ నేరం

2 ఒకే నేరానికి రెండుసార్లు శిక్షించరాదని ఆర్టికల్ - పేర్కొంటోంది. రాజ్యాంగ పరిభాషలో దీన్ని ఏమంటారు?
1) డబుల్ పనిష్మెంట్
2) డబుల్ జియోపార్డీ
3) డబుల్ జడ్జిమెంట్
4) డబుల్ జస్‌సోలి

2 ద్విసభా విధానం అమల్లో ఉన్న దేశాల్లో బిల్లుల రూపకల్పనలో ఒక సభ పొరపాటును మరో సభ సరిదిద్దటాన్ని ఏమంటారు?
1) కరెక్షన్ ఆఫ్ ది చాంబర్
2) కరెక్షన్ ఆఫ్ ది పారడాక్స్
3) కరెక్షన్ ఆఫ్ ది లాస్
4) కరెక్షన్ ఆఫ్ ది యాక్ట్

2 లోక్‌సభ సమావేశాన్ని స్పీకర్ 'అడ్జర్న్' చేయడం అంటే?
1) తాత్కాలిక వాయిదా
2) నిరవధిక వాయిదా
3) దీర్ఘకాలిక వాయిదా
4) సభకు అధ్యక్షత వహించడం

2 విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విషయంలో పాటించే 'క్రిమిలేయర్' అంటే?
1) బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
2) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
3) బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు
4) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు

2 ప్రజా ప్రభుత్వాన్ని కూలదోసి, మిలిటరీ అధికారాన్ని చేజిక్కించుకుని పరిపాలించే ప్రభుత్వాన్ని ఏమంటారు?
1) మార్షల్ గవర్నమెంట్
2) ఆలిగార్కి 3) మోనార్కి
4) జుంటా ప్రభుత్వం

2 అరిస్టాటిల్ పేర్కొన్న 'కులీన ప్రభుత్వం' ( ) అంటే..?
1) మేధావుల ప్రభుత్వం
2) సైనిక ప్రభుత్వం
3) అజ్ఞానుల ప్రభుత్వం
4) ప్రజా ప్రభుత్వం

2 ముఖ్యమైన నాయకులు రహస్యంగా నిర్వహించే సమావేశాన్ని ఏమంటారు?
1) సపరేట్ సమ్మిట్ 2) కాన్‌క్లేవ్
3) హైలెవల్ సమ్మిట్ 4) జుంటా సమ్మిట్

2 భారత పార్లమెంటరీ విధానంలో 'సమాంతర ప్రభుత్వం' అని దేన్ని అంటారు?
1) హై కమాండ్
2) ఇన్నర్ కేబినెట్ 3) కిచెన్ కేబినెట్
4) ప్రధానమంత్రి ఆఫీస్ (పీఎంవో)

2 ప్రాథమిక చట్టాల్లోని అంశాలను మార్చడానికి లేదా నూతన అంశాలను చేర్చడానికి రూపొందించే నూతన చట్టాన్ని ఏమంటారు?
1) హెన్రీ -XIII క్లాస్
2) హెన్రీ -XIV క్లాస్
3) హెన్రీ -XX క్లాస్ (
4) హెన్రీ -XVI క్లాస్

3 రాష్ట్రపతి అధికారమైన 'సమన్' అంటే?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
3) పార్లమెంట్‌ను సమావేశపరచడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించడం

3 'మూడో ప్రపంచ దేశాలు' అంటే?
1) అభివృద్ధి చెందిన దేశాలు
2) అభివృద్ధి చెందుతున్న దేశాలు
3) ఆసియా ఖండ దేశాలు
4) ఆఫ్రికా ఖండ దేశాలు

3 'రాజ్యాంగ మౌలిక 2స్వరూపం' అనే పదాన్ని సుప్రీంకోర్టు తొలిసారిగా ఎప్పుడు ఉపయోగించింది?
1) 1967 2) 1969
3) 1971 4) 1973

30 రాజ్యాంగం లేదా చట్టం ప్రకారం అధికారాన్ని కలిగి ఉండటాన్ని ఏమంటారు?
1) డి ఫాక్టో 2) డి జ్యూర్
3) నామినల్ పవర్ 4) లీగల్ పవర్

3 ఆర్టికల్ - 1 ప్రకారం రాష్ట్రపతి జారీ చేసిన 'ఆర్డినెన్స్' అనేది..
1) శాసన నిర్మాణశాఖ శాసనం
2) కార్యనిర్వాహక శాఖ శాసనం
3) న్యాయశాఖ శాసనం
4) పైవన్నీ

3 న్యాయస్థానాలు తమకు తామే జోక్యం చేసుకుని ఒక అంశాన్ని స్వీకరించి తీర్పు ఇవ్వడాన్ని ఏమని పిలుస్తారు?
1) సుమోటో 2) లోకస్ స్టాండీ
3) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
4) అల్ట్రా వైరస్

3 'చట్టం నిర్ధారించిన పద్ధతి' (ప్రొసిజర్ ఎస్టాబ్లిష్డ్ బై లా)ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) అమెరికా 2) ఇంగ్లండ్
3) ఫ్రాన్స్ 4) జపాన్

3 శిక్ష అనుభవిస్తున్న ఖైదీని కొన్ని ప్రత్యేక సందర్భాల్లో కొన్ని షరతులతో తాత్కాలికంగా విడుదల చేయడాన్ని ఏమంటారు?
1) గ్యాలప్ 2) బెయిల్
3) పెరోల్ 4) కండీషనింగ్

3 ఎన్నికల ముందు అధికారంలో ఉన్న పార్టీ వియోజక వర్గాలను తమకు అనుకూలంగా పునర్వ్యవస్థీకరించుకోవడాన్ని ఏమంటారు?
1) ఫిలిబస్టర్ 2) గెర్రిమాండరింగ్
3) స్వాయిల్ విధానం
4) నాన్-డీలిమిటేషన్

3 పార్టీ ఫిరాయింపులకు సంబంధించి 'ఫ్లోర్ క్రాసింగ్' అంటే?
1) ప్రతిపక్ష పార్టీ నుంచి అధికార పార్టీకి ఫిరాయించడం
2) అధికార పార్టీ నుంచి ప్రతిపక్ష పార్టీకి ఫిరాయించడం
3) మూకుమ్మడిగా పార్టీ ఫిరాయించడం
4) పార్టీని విడిచి నూతన పార్టీని స్థాపించడం

4 'ఫిలిబస్టర్' అంటే? 0
1) చట్ట సభల నియమాలను ఉల్లంఘించడం
2) సభా కార్యక్రమాలకు ఆటంకం కలిగించడం
3) చట్ట సభల్లో సుదీర్ఘంగా ప్రసంగించడం
4) సభ నుంచి వాకౌట్ చేయడం

4 పార్లమెంట్ సమావేశాల కాలం తక్కువగా ఉండి, ఆమోదించాల్సిన బిల్లులు ఎక్కువగా ఉన్నప్పుడు ఎలాంటి చర్చ లేకుండా మూకుమ్మడిగా ఆమోదించడాన్ని ఏమంటారు?
1) రాటిఫికేషన్ 2) గిలిటనింగ్
3) రెడీటన్ 4) యాక్సెప్టెన్సీ

4 'కొన్ని కేసుల్లో న్యాయస్థానాలు పూర్తిగా విచారించి, తీర్పు ఇచ్చిన తర్వాత మళ్లీ పునర్విచారణ చేయకూడదు' అనే భావన?
1) క్యురేటివ్ 2) రెస్ జ్యుడికేటా
3) ప్రివెంటివ్ 4) క్లోజర్

4 'అమికస్ క్యూరీ' అంటే?
1) పిటిషన్ వేసినవారు
2) సాక్ష్యం చెప్పిన వారు
3) కోర్టు సహాయకుడు
4) నేరం మోపబడిన వారు

4 'కమ్యూనిస్ట్ దేశాలకు, ప్రజాస్వామ్య దేశాలకు మధ్య ఇనుప తెర ( I ఉంది' అని ఎవరు వ్యాఖ్యానించారు?
1) రూజ్‌వెల్ట్ 2) ఉడ్రోవిల్సన్
3) లెనిన్ 3 4) విన్‌స్టన్ చర్చిల్

4 'ప్రాథమిక హక్కులను ప్రభుత్వం అమలు చేయాలి, పౌరుడు అనుభవించాలి. దీని నుంచి ఎవరికీ మినహాయింపు లేదు' అనే భావనను ఏమంటారు?
1) డాక్ట్రిన్ ఆఫ్ వేవర్
2) డాక్ట్రిన్ ఆఫ్ ఎక్లిప్స్
3) డాక్ట్రిన్ ఆఫ్ సెవరబిలిటీ
4) డాక్ట్రిన్ ఆఫ్ ప్రాస్పెక్టివ్ లా

4 అమెరికాలో అమల్లో ఉన్న 'డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా' అనే పదాన్ని భారత సుప్రీంకోర్టు తొలిసారి ఏ కేసులో ఉపయోగించింది?
1) కేశవానంద భారతి కేసు (1973)
2) గోలక్‌నాథ్ కేసు (1967)
3) మినర్వా మిల్స్ కేసు (1980)
4) మేనకా గాంధీ కేసు (1978)

4 'రాజ్యాంగబద్ధతావాదానికి ( C t ) సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది ప్రభుత్వానికి అధికారం కల్పిస్తుంది
2) నియంత్రణలు విధిస్తుంది
3) పరిపాలన మార్గదర్శకాలను తెలుపుతుంది
4) పైవన్నీ సరైనవే

4 s 'పునరాయనం' (రీకాల్) అంటే? o
1) సమావేశాలను ఆహ్వానించడం
2) చట్ట సభలను పునరుద్ధరించడం
3) ప్రజా ప్రభుత్వాన్ని పునరుద్ధరించడం
4) ఎన్నికైన ప్రతినిధిని వెనక్కి పిలవడం

4 'మేం ఆజ్ఞాపిస్తున్నాం' అనే రిట్‌కు సరైన అర్థ వివరణ?
1) మాండమస్ 2) కో-వారెంటో
3) ప్రొహిబిషన్ 4) సెర్షియోరరీ

5 'బై క్యామరల్ లెజిస్లేచర్' అంటే?
1) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు చట్ట సభలు ఉండటం
2) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు ప్రభుత్వాలు ఉండటం
3) కేంద్ర శాసన నిర్మాణ శాఖలో రెండు సభలు ఉండటం
4) కేంద్రంలో ఒకే పార్టీ రెండుసార్లు అధికారాన్ని చేపట్టడం

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 3 | 3) 4 | 4) 2 | 5) 1 |
| 6) 4 | 7) 3 | 8) 1 | 9) 2 | 10) 1 |
| 11) 3 | 12) 2 | 13) 4 | 14) 2 | 15) 3 |
| 16) 2 | 17) 2 | 18) 1 | 19) 4 | 20) 3 |
| 21) 2 | 22) 2 | 23) 1 | 24) 1 | 25) 4 |
| 26) 1 | 27) 2 | 28) 4 | 29) 1 | 30) 3 |
| 31) 2 | 32) 4 | 33) 2 | 34) 2 | 35) 1 |
| 36) 4 | 37) 3 | 38) 2 | 39) 1 | 40) 3 |
| 41) 2 | 42) 2 | 43) 3 | 44) 4 | 45) 1 |
| 46) 4 | 47) 4 | 48) 4 | 49) 1 | 50) 3 |

# 2017 ICC Women's World Cup Winner?

**N. Vijayender Reddy**
*Subject expert*
*Hyderabad*

## GENERAL AWARENESS

**1.** Who will become the first female President of the Supreme Court of the United Kingdom on October 2, 2017?
1) Nicola Blackwood
2) Jill Black 3) Brenda Hale
4) Amber Rudd
5) Luciana Berger

**2.** Which country won the women's cricket world cup in July 2017?
1) Australia 2) England
3) India 4) South Africa
5) New Zealand

**3.** The United Nations General Assembly created which of the following days as International Day for 'Micro, Small and Medium Enterprises'?
1) April 27 2) May 27
3) June 27 4) July 27
5) August 27

**4.** Dorgria Kondh tribe is in the news recently. These people live in:
1) Rajasthan 2) Jharkhand
3) Chhattisgarh
4) Odisha 5) West Bengal

**5.** Which of the following airports is renamed after Pandit Deen Dayal Upadhyaya?
1) Bhopal 2) Gandhinagar
3) Lucknow 4) Ranchi
5) Agra

**6.** Which of the following companies has acquired eBay India?
1) Amazon 2) Future Group
3) Flipkart 4) Abof
5) Alibaba

**7.** Park street was renamed Sheikh Mujibur Rahaman Road in April 2017. It is in:
1) Kolkata 2) New Delhi
3) Chennai 4) Mumbai
5) Ranchi

**8.** Which of the following became the first country in the world to ban metals mining recently?
1) Cuba 2) Honduras
3) Bahamas 4) El Salvador
5) Venezuela

**9.** The G7 Foreign Ministries Meeting was held in April 2017 in Lucca, a city in:
1) USA 2) Germany
3) Italy 4) France
5) Canada

**10.** Who is the author of the book "The Flaming Tresses of Draupadi" ?
1) Pratibha Ray
2) Pranab Mukharjee
3) P. Chidambaram
4) M. Veerappa Moily
5) None of these

**11.** Deoghar airport will be expanded into a world class airport. It is in:
1) Jharkhand 2) Chhattisgarh
3) Haryana
4) Madhya Pradesh
5) Rajasthan

**12.** Which is the first tiger reserve in India to officially introduce a Mascot?
1) Jim Corbett 2) Kanha
3) Sariska 4) Ranthambore
5) Bandipur

**13.** The fifth hub of the National Security Guard (NSG) was operationalised recently in the state of:
1) Tamil Nadu 2) Assam
3) Gujarat 4) Karnataka
5) Kerala

**14.** India-Mongolia military training exercise was held in April 2017 in Mizoram. It is called:
1) Lamitye 2) Ekuverin
3) Maitri
4) Nomadic Elephant
5) Prabal Dostyk

**15.** Which state government has launched "Operation Durga" to ensure safety of women?
1) Haryana 2) West Bengal
3) Uttar Pradesh
4) Rajasthan 5) Gujarat

**16.** Which Bollywood actor has launched "Bharat Ke Veer" a web portal and mobile application?
1) Anupam Kher
2) Ajay Devgan
3) Shah Rukh Khan
4) Akshay Kumar
5) Amitabh Bachchan

**17.** The biennial Thakurani Jatra fesitval of Berhampur was held recently in:
1) Jharkhand 2) Bihar
3) Odisha 4) Uttar Pradesh
5) Punjab

**18.** What is the minimum capital required for the Wholesale and Long Term Finance (WLTF) banks?
1) Rs. 100 Cr. 2) Rs. 200 Cr.
3) Rs. 500 Cr. 4) Rs. 1000 Cr.
5) Rs. 2000 Cr.

**19.** The Banks Board Bureau (BBB) has drawn up an elaborate Governance, Reward and Accountability Framework (GRAF) for:
1) Payments Banks
2) Small Finance Banks
3) Public Sector Banks
4) Private Sector Banks
5) None of these

**20.** Which State has initiated "Tare Zameen Par" Program to enlighten children in naxal-affected areas?
1) Chhattisgarh 2) Jharkhand
3) Madhya Pradesh
4) Bihar 5) Odisha



**BANK**
**POs, Clerks & Groups**
*Special*

**21.** The Regeneron Science Talent Search Competition is also known as?
1) Green Nobel Prize
2) Science Nobel Prize
3) Alternative Nobel Prize
4) Junior Nobel Prize
5) Jewish Nobel Prize

**22.** Who is the author of the book "Mr and Mrs Jinnah"?
1) V.K. Cherian 2) Sheela Reddy
3) Douglas Murray
4) Harris Khalique
5) None of these

**23.** The Centre on Integrated Rural Development for Asia and the Pacific (CIRDAP) has its headquarters in:
1) Jakarta 2) Singapore
3) Dhaka 4) Tokyo
5) Beijing

**24.** Who took over as the Managing Director and Chief Executive Officer of engineering and construction giant Larsen and Toubro (L & T) on July 1, 2017?
1) Anil Singhvi
2) Subodh Bhargava
3) Bhavish Aggarwal
4) S.N. Subrahmanyan
5) None of these

**25.** Who has been appointed as Ambassador and Permanent Representative of India to the United Nations Offices in Geneva?
1) Navarang Saini
2) Ranjit Rae
3) Rajiv Kumar Chander
4) Manjeev Singh Puri
5) None of these

**26.** Cervantes Prize is awarded annually to honor the lifetime achievement of an outstanding writer in which of the following languages?
1) Portuguese 2) Russian
3) Spanish 4) Arabic
5) German

**27.** Girish Chandra Saxena passed away on April 14, 2017. He was former Governor of:
1) Assam
2) Jammu & Kashmir
3) Bihar 4) Odisha
5) West Bengal

**28.** The 24th BASIC Ministerial Meeting on Climate Change took place in which of the following cities in April 2017?
1) Shanghai 2) New Delhi
3) Mumbai 4) Beijing
5) Kolkata

**29.** Which of the following countries is not a member of BASIC?
1) Brazil 2) Australia
3) India 4) China
5) South Africa

**30.** The Footwear Design and Development Institute (FDDI) is headquartered in:
1) Mumbai 2) Patna
3) Noida 4) Chennai
5) Hyderabad

**31.** Nicos Anastasiades visited India in April 2017. He is the President of:
1) Cyprus 2) Greece
3) Lebanon 4) Malta
5) Israel

**32.** Yerevan is in the news recently. It is the capital of:
1) Belarus 2) Armenia
3) Ukraine 4) Georgia
5) Latvia

**33.** Who became the first Sri Lankan cricketer to be inducted into ICC's Hall of fame in June 2017?
1) Sanath Jayasuriya
2) Kumar Sangakkara
3) Muttiah Muralitharan
4) Mahela Jayawardene
5) Aravinda de Silva

**34.** Who won the Korchnoi Zurich chess challenge title in April 2017?
1) Viswanathan Anand
2) Magnus Carlsen
3) Vladimir Kramnik
4) Hikaru Nakamura
5) None of these

**35.** Nour El Sherbini successfully defended her world squash title in April 2017. She belongs to:
1) Iran 2) Turkey
3) Egypt 4) Indonesia
5) Brunei

**36.** Who is the author of the book "Fedegraphica: A Graphic Biography of the Genius of Roger Federer"?
1) Mark Hodgkinson
2) William Skidelsky
3) David Foster Wallace
4) Chris Bowers
5) Brad Gilbert

**37.** Who among the following has created an app named "100 MB"?
1) Sania Mirza
2) Sachin Tendulkar
3) P.V. Sindhu 4) P. Gopichand
5) Leander Paes

**38.** Who won his first ever Malaysia Open badminton title in April 2017?
1) Lin Dan 2) Lee Chong Wei
3) Chen Hung-ling
4) Kidambi Srikanth
5) None of these

**39.** Who won the Malaysia Open badminton women's single title in April 2017?
1) P.V. Sindhu
2) Carolina Marin
3) Tai Tzu Ying
4) Jinhua Tang
5) None of these

**40.** Who won the Formula One Chinese Grand Prix title in April 2017?
1) Lewis Hamilton
2) Sebastian Vettel
3) Max Verstappen
4) Daniel Ricciardo
5) Felipe Massa

**KEY**

| | | | | |
|---|---|---|---|---|
| 1) 3 | 2) 2 | 3) 3 | 4) 4 | 5) 5 |
| 6) 3 | 7) 2 | 8) 4 | 9) 3 | 10) 4 |
| 11) 1 | 12) 2 | 13) 3 | 14) 4 | 15) 1 |
| 16) 4 | 17) 3 | 18) 4 | 19) 3 | 20) 2 |
| 21) 4 | 22) 2 | 23) 3 | 24) 4 | 25) 3 |
| 26) 3 | 27) 2 | 28) 4 | 29) 2 | 30) 3 |
| 31) 1 | 32) 2 | 33) 3 | 34) 4 | 35) 3 |
| 36) 1 | 37) 2 | 38) 1 | 39) 3 | 40) 1 |


## ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి.





## కనుక్కోండి

కుట్టును కంటిన్యూ చెయ్యడానికి 1, 2, 3, 4, 5, 6 లలో ఏ ఊలు ఉపయోగించాలో కనుక్కోండి.




## ఔనా

ఆస్ట్రేలియాలో ప్రజలకన్నా కంగారూలే ఎక్కువగా ఉన్నాయి



## నాన్నా చెప్పవా?

### శిలాజాలు ఎలా రూపొందుతాయి?


డైనోసారస్‌లు, జడల ఏనుగులు వంటి పలు జీవులు ప్రస్తుతం మన భూమి మీద బతికిలేవు. అయినా సరే వాటి గురించి మనం తెలుసుకోగలగడానికి శిలాజాలే ప్రధాన కారణం. పురాతన కాలంలో బతికిన జంతువుల, చెట్ల అవశేషా




లను, వాటి తాలూకు ముద్రలను, గుర్తులను, జాడలను, ఇంకా వాటి గురించి, వాటి జీవన విధానం గురించి తెలిపే ఇతర ఆధారాలను శిలాజాలు అంటారు. భూమి మీద ప్రతి ఖండం లోనూ మనకు శిలాజాలు లభిస్తాయి. అవి కొన్ని కోట్ల సంవత్సరాల కిందట రూపొందినవి మొదలుకొని, కొన్నివేల సంవత్సరాల కిందట రూపొందినవిదాకా ఉండవచ్చు. ఇంకా తక్కువ వయసువీ ఉండవచ్చు. కొన్ని కొన్ని సందర్భాలలో కొన్నిజీవుల శరీరాలు గాని, వాటి శరీర భాగాలుగాని బురద, ఇసుక, మట్టి, జిగురు, మంచు వంటి పదార్థాలలో కూరుకుపోతాయి. కాలం గడిచేకొద్దీ ఆ జీవి శరీరంపై ఆ పదార్థం తాలూకు మరిన్ని పొరలు ఏర్పడతాయి. ఓ పక్క ఈ పొరలు గట్టిపడి శిలగా రూపొందుతూ ఉంటే, మరోపక్క లోపల కూరుకుపోయిన జీవి శరీరంలో ఎన్నో మార్పులుచేర్పులు వస్తాయి. వాటి ఎముకల లోపలిభాగంలో పదార్థాలు క్రమక్రమంగా కరిగిపోయి, వాటిస్థానంలో (నీటి ద్వారా) ఇతర ఖనిజాలు వచ్చి చేరుతుంటాయి. ఏమైతేనేం చివరికి అచ్చం అసలు జీవి ఆకృతినే పోలి ఉండే ఓ పదార్థంలాంటి నిర్మాణం రూపొందుతుంది. దీనినే మనం శిలాజం అంటున్నాం. ఇదిమాకారంలో మాత్ర జీవినే పోలి ఉన్నప్పటికీ రసాయనికంగా మాత్రం దాదాపుగా ఓ శిలలాగా ఉంటుంది. కొన్ని సందర్భాలలో జంతువుల పాదాలు, దంతాలు, గోళ్లు, వంటి వాటిముద్రలు కూడా శిలాజాలుగా రూపొందుతాయి. వీటిని అధ్యయనం చేయడం ద్వారా ఒకప్పుడు నివసించిన జీవుల గురించి ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చు.

## కింద ఉన్న మష్రూమ్ బొమ్మను చూసి, ఖాళీ గళ్లలో బొమ్మను అలాగే గీయండి.

కనుక్కోండి జవాబు: 3





## గుర్తించండి


కింద ఉన్న బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

raft
palm
jewel
shovel
ginger
oyster
necklace
elephant




| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| d | q | s | m | l | a | p | w | z |
| e | r | h | z | i | r | l | t | s |
| c | i | o | l | c | e | j | n | w |
| a | t | v | e | o | g | s | a | o |
| l | f | e | w | t | n | h | h | i |
| k | a | l | e | n | i | z | p | q |
| c | r | l | j | s | g | b | e | y |
| e | o | y | s | t | e | r | l | z |
| n | f | p | e | c | n | f | e | c |

## ఏవి ఎన్ని? – లెక్కించండి




## మీకు తెలుసా?


1867లో రష్యా నుంచి అలస్కాను అమెరికా 7.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది




అమెరికాలో పొగతాగే వారికన్నా వారిపక్కనున్న కారణంగా ఏటా మరణిస్తున్నవారి సంఖ్య 50,000



## చుక్కలు కలపండి.. రంగులు వేయండి



## వేడుకగా యువజన దినోత్సవాలు




పట్టణంలోని 2కె రన్ ర్యాలీని ప్రారంభిస్తున్న సెట్విజ్ సీఈఓ

**విజయనగరం అర్బన్:** యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినో త్సవాలు పట్టణంలోని మహారాజా అటానమస్ కళాశాల ప్రాంగణంలో శని వారం వేడుకగా జరిగాయి. తొలుత పట్టణ వీధుల్లో 2కె రన్ చేపట్టారు. స్థాని క కోట జంక్షన్ నుంచి మూడు లాంతర్లు, గంట స్తంభం మీదుగా మహారాజా అటానమస్ కళాశా ల వరకు ఈ ర్యాలీ జరిగిం ది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వివిధ కళాశాలలో యువతకు పోటీలు నిర్వహించారు. మానవ విలువలు పెంపొందించడంలో యువత పాత్ర, మానవ సంబంధాలపై అవరోధాలు, సమాజాభివృద్ధి తదితర అంశాలపై వ్యాస రచన పోటీలు, వక్తృత్వ పోటీలు, పోస్టర్ మేకింగ్, దేశ శక్తి గీతాలు నిర్వహించారు. అనంతరం ఎంఆర్ అటానమస్ కళాశాల ప్రాంగణంలో జరిగిన ముగింపు సభలో ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివి.కళ్యాణి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో సెట్విజ్ సీఈఓ సత్యనారా యణ, మేనేజర్ పి.నాగేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రాజెక్ట్ అధికారి సీహెచ్.సూర్యనారాయణ, డీపీఓ డి.సన్యాసిరావు, వివిధ కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిప్యూటీ డీఈఓలుగా పదోన్నతులు కల్పించాలి

**బొబ్బిలి (బాడంగి) :** రాష్ట్రంలోని గెజిటెడ్ హెచ్ఎంలను డిప్యూటీ డీఈఓలుగా పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.శంకరరావు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక కలింగ వైశ్య భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏకీకృత రూల్స్ ప్రకారం హెచ్ఎంలను జూనియర్ లెక్చరర్లుగా బదిలీ పద్ధతిలో అవకాశం కల్పించాలని కోరారు. ప్రతీ స్కూల్‌కు ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమించాలని, మధ్యాహ్న భోజన విధుల పేరుతో హెచ్ఎంలను బలి చేయొద్దని, ప్రతీ నియోజకవర్గానికి ఒక డిప్యూటీ డీఈఓ పోస్టును మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు హెచ్ఎంల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నాడు. డీఈఓ అరుణకుమారి కూడా హెచ్ఎంల సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సన్యాసిరావు, ప్రధాన కార్యదర్శి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# పండగ చేసుకుందాం






షెడ్యుల్‌ను విడుదల చేస్తున్న ఏసీఏ ప్రధాన కార్యదర్శి సిహెచ్.అరుణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు పివి.దేవవర్మ తదితరులు (ఇన్‌సెట్‌లో) విజ్జి స్టేడియం

- జిల్లా వేదికకగా 22 రోజుల క్రికెట్ పండగ
- 28 నుంచి సిసీఏ ఆధ్వర్యంలో సర్ విజ్జి ఆహ్వానపు క్రికెట్ టోర్నీ
- హాజరవుతున్న అంతర్జాతీయ క్రికెటర్లు
- మ్యాచ్‌ల షెడ్యుల్‌ను విడుదల చేసిన ఆంధ్రాక్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు

**విజయనగరం మున్సిపాలిటీ:** క్రీడాకారులకు, ప్రేమికులకు శుభవార్త. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ఆధ్వర్యంలో నిర్వహించే 22 రోజుల క్రికెట్ పండగకు జిల్లా వేదిక కానుంది. సర్ విజ్జి ఆహ్వానపు క్రికెట్ టోర్నీ పేరిట ఈ నెల 28 నుంచి సెప్టెంబర్ 18 వరకు పోటీలు నిర్వహించనున్నారు. ఈ మేరకు శనివారం డెంకాడ మండలం చింతలవలసలో ఉన్న డాక్టర్ పివిజి.రాజు ఏసీఏ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్.అరుణ్‌కుమార్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. టోర్నీని ఈ నెల 28న డాక్టర్ పీవీజీ.రాజు ఏసీఏ క్రికెట్ అకాడమీలో కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు ప్రారంభించనున్నారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం టెస్ట్ మ్యాచ్ తరహాలో నాలుగు రోజులు పాటు జరిగే ఒక్కో మ్యాచ్‌లో 8 జట్లు పాల్గొనున్నట్లు పేర్కొన్నారు.

**రూ. 70 లక్షల ఖర్చు..**

టోర్నీ నిర్వహణకు రూ. 70 లక్షలు ఖర్చు చేస్తున్నారు. అంతర్జాతీయ క్రికెటర్లు హనుమా విహారి, ఇర్ఫాన్ పఠాన్, యూసఫ్ పఠాన్, కుణాల్ పాండ్యా, పార్థివ్ పటేల్, రోహిత్‌శర్మ, ఆర్పీసింగ్ తదితర క్రీడాకారులు ఆయా జట్ల తరుపున పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. టోర్నీ నిర్వహణలో భాగంగా పూల్–ఎలో ఆంధ్రా, బరోడా క్రికెట్ అసోసియేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, నైరోబి ప్రొవిన్షియల్ క్రికెట్ అసోసియేషన్ జట్లు, పూల్–బీలో ఆంధ్రా ప్రెసిడెన్సీ–11 , గుజరాత్, ఓఎన్‌జీసీ, హెచ్‌పీసీఏ జట్లు పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. మూడు రౌండ్ల పద్ధతిలో నిర్వహించే లీగ్ కమ్ నాకౌట్ టోర్నీలో మ్యాచ్‌లను డాక్టర్ పీవీజీ రాజు ఏసీఏ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల మైదానం, సర్ విజ్జి స్టేడియం, విశాఖలోని డాక్టర్ వైఎస్.రాజశేఖర రెడ్డి ఏసీఏవీడీసీఏ క్రికెట్ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పివి.దేవవర్మ, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.వాసుదేవరాజు, నార్త్ జోన్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి జివి.సన్యాసిరాజు తదితరులు పాల్గొన్నారు.

### మ్యాచ్‌ల షెడ్యూల్....

| తలపడే జట్లు | వేదిక |
|---|---|
| **ఆగస్టు 28 నుంచి 31 వరకు...** | |
| ఆంధ్రా వర్సెస్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ | డాక్టర్ పివిజి రాజు ఏసీఏ స్పోర్ట్స్ కాంప్లెక్స్ |
| బరోడా వర్సెస్ నైరోబి ప్రావిన్సియల్ క్రికెట్ అసోసియేషన్ | విజ్జి స్టేడియం |
| ఆంధ్రా ప్రెసిడెన్సీ– 11 వర్సెస్ ఓఎన్‌జీసీ | ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల మైదానం |
| గుజరాత్ వర్సస్ హెచ్‌పీసీఏ | ఏసీఏ వీడీసీఏ క్రికెట్ మైదానం విశాఖ |
| **సెప్టెంబర్ 3 నుంచి 6 వరకు...** | |
| ఆంధ్రా వర్సెస్ నైరోబి | ఏసీఏ వీడీసీఏ క్రికెట్ మైదానం విశాఖ |
| బరోడా వర్సెస్ ఐఓసీ | విజ్జి స్టేడియం |
| ఆంధ్రా ప్రెసిడెన్సీ –11 వర్సెస్ గుజరాత్ | డాక్టర్ పివిజి. రాజు ఏసీఏ స్పోర్ట్స్ కాంప్లెక్స్ |
| ఓఎన్‌జీసీ వర్సెస్ హెచ్‌పీసీఏ | ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల మైదానం |
| **సెప్టెంబర్ 9 నుంచి 12 వరకు..** | |
| ఆంధ్రా వర్సెస్ బరోడా | డాక్టర్ పివిజి రాజు ఏసీఏ స్పోర్ట్స్ కాంప్లెక్స్ |
| ఐఓసీ వర్సస్ నైరోబి ప్రావిన్షియల్ క్రికెట్ అసోసియేషన్ | ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల |
| ఆంధ్రా ప్రెసిడెన్సీ11– హెచ్‌పీసీఏ | విజయనగరం విజ్జి స్టేడియం |
| గుజరాత్ వర్సస్ ఓఎన్‌జీసీ | ఏసీఏ వీడీసీఏ క్రికెట్ మైదానం విశాఖ |
| **సెప్టెంబర్ 15 నుంచి 18 ఫైనల్స్** | |

పూల్–ఎ, పూల్–బి అత్యధిక పాయింట్లు సాధించిన రెండు జట్లు ఫైనల్ మ్యాచ్‌లో తలపడతాయి.

## ఉల్లాసంగా... ఉత్సాహంగా....

**విజయనగరం మున్సిపాలిటీ:**

జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన క్రీడాకారుల ఎంపిక పోటీలు ఉత్సాహంగా సాగాయి. పట్టణ శివారుల్లో గల విజ్జి స్టేడియం ఆవరణలో అండర్ – 14, 16, 18, 20 ఏళ్ల విభాగాల్లో బాల, బాలికలకు నిర్వహించిన ఎంపికల్లో జిల్లా నలుమూలల నుంచి 400 మంది క్రీడాకారులు హాజరయ్యారు. వీరికి 100, 400, 800, 1600 మీటర్ల రన్నింగ్, హైజంప్, లాంగ్‌జంప్, జావెలిన్ త్రో క్రీడాంశాల్లో ఎంపికలు నిర్వహించగా పోటీలను జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ కోశాధికారి శ్రీనివాసరావు, అథ్లెటిక్స్ కోచ్ కృష్ణారావు ప్రారంభించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టులోకి అవకాశం కల్పిస్తామని అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి లీలాకృష్ణ పేర్కొన్నారు. ఎంపికై న క్రీడాకారుల జాబితాను రెండు రోజుల్లో ప్రకటిస్తామని, ఆ జాబితాలో స్థానం దక్కించుకున్న వారు ఈ నెల 19 నుంచి 21 వరకు కడప జిల్లా ప్రొద్దుటూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఈ ఎంపిక పోటీలను వ్యాయామ ఉపాధ్యాయులు ఆనంద కిషోర్, తవిటయ్య, బాబ్జి తదితరులు పర్యవేక్షించారు.



లాంగ్ జంప్ చేస్తున్న క్రీడాకారిణి

## ఉత్తరాంధ్ర వాలీబాల్ పోటీలకు ఏర్పాట్లు



వాలీబాల్ పోటీలకు ఏర్పాట్లు చేస్తున్న పీడీలు

**పార్వతీపురం టౌన్ :** పార్వతీపురం పట్టణంలోని ఎస్‌వీడీ కళాశాలలో దాలి మృత్యంజయరావు బ్లాక్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆదివారం నుంచి ప్రారంభం కానున్న ఉత్తరాంధ్ర వాలీబాల్ పోటీలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. చింతల చలపతిరావు తెలిపారు. ఆదివారం ఈ పోటీలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఫైనల్ పోటీలను సోమవారం ఉదయం 9.30 గంటలకు మృత్యంజయరావు ప్రారంభిస్తారని వివరించారు. ఈ పోటీలకు సంబంధించి ఏర్పాట్లను పీడీలు వాసుదేవరావునాయుడు, చిట్టిబాబు, దాలయ్య, వైకుంఠరావు, సింహాచలంలు పర్యవేక్షిస్తున్నారు.

# కమనీయం..రమణీయం

- వేద పండితుల మంత్రోచ్ఛారణలతో మార్మోగుతున్న చండీయాగ శాల
- యాగం చేస్తుండగా కురిసిన వర్షంతో భక్తుల్లో పెరిగిన విశ్వాసం

**పార్వతీపురంటౌన్:** పార్వతీపురం పట్టణంలోని శ్రీ విద్య సర్వ మంగళాదేవి పీఠం వద్ద వేద పండితుల ఆధ్వర్యంలో జరుగుతున్న చండీయాగం రెండో రోజుకు చేరుకుంది. 51 మంది పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఆ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. అత్యంత నిష్ఠ, నియమాలతో చేస్తున్న ఈ యాగం భక్తులకు కమనీయంగా, రమణీయంగా దర్శనమిస్తూ భక్తుల్లో ఆధ్యాత్మికను పెంచేందుకు దోహద పడుతుంది. యాగంలో వేస్తున్న నెయ్యి సువాసనతో ఆ ప్రాంతం అంతా నిండిపోయింది. శనివారం చండీయాగంలో భాగంగా శ్రీ చక్రార్చన, సూర్యనమస్కారాలు, సహస్ర లింగార్చన, మహా రుద్రాభిషేకం వంటి కార్యక్రమాలను పండితులు నిర్వహించారు. ఓవైపు యజ్ఞం నిర్విఘ్నంగా జరుగుతుంటే, మరోవైపు పండితులు చండీ పారాయణం చేస్తున్నారు.

**లోక కల్యాణం కోసమే యాగం..**

లోక కల్యాణం కోసమే చండీయాగాన్ని చేస్తున్నట్లు శ్రీ విద్య సర్వమంగళాదేవి పీఠం వ్యవస్థాపకులు మురపాక కాళీదాసు శర్మ తెలిపారు. తెలంగాణ నుంచి ఇక్కడకు వచ్చి యాగాన్ని జరిపిస్తున్న మలిచేటి బాలిరెడ్డి, మనమ్మ దంపతుల కారణంగా ఇక్కడ దిగ్విజయంగా యాగం జరుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇదంతా అమ్మవారి ఆశీస్సులతోనే సాధ్యమైనట్లు తెలిపారు. లోకం సుభిక్షంగా ఉండాలని, వర్షాలు విరివిగా కురవాలన్న తలంపుతోనే ఈ యాగం చేస్తున్నట్లు పేర్కొన్నారు.



యజ్ఞం జరిపిస్తున్న బాలిరెడ్డి దంపతులు

విజయనగరం | ఆదివారం | ఆగస్టు | 13 | 2017 సాక్షి



- మూగజీవాల సేవలో దంపతులు
- ఇంట్లో కుక్కలు, పిల్లల పెంపకం
- ఊరంతా తిరిగి ఆహారం పంపిణీ
- నిత్యం ఆరు కిలోల బియ్యంతో వంట
- మాంసాహారానికి నెలకు రూ.1500
- సత్యవతి, నారాయణ స్వామి సేవానిరతి




# ఊర కుక్కలకో ఊరడింపు

*తెల్లారైతే చాలు.. ఏం వండాలి.. పిల్లల క్యారేజిలో ఏం పెట్టాలి. అతిథుల కోసం ఏంటి తయారు చేయాలి.. ఏ ఇంట్లోనైనా ఇదే ఆలోచన. ఆ దంపతులిద్దరూ అలాగే ఆలోచిస్తారు. రోజూ వంటకాలు సిద్ధం చేస్తారు. కానీ వాటిని నోరు లేని జీవాలకు కొసరికొసరి తినిపిస్తారు. ఆర్జించిందంతా వాటికే ఖర్చు పెడతారు. ఇంట్లో 20 శునకాలు, అర డజను పిల్లుల్ని పెంచుతున్నారు. అంతేనా.. లేచింది మొదలు నిద్రపోయే వరకు ఊరంతా తిరుగుతారు. శునకాలు, పిల్లులు, కాకుల ఆకలి తీర్చడంలో నిమగ్నమవుతారు. మూగ జీవాల సేవ అక్షరాలా దైవసేవేనని విశ్వసించే పాండ్రంకి సత్యవతి, నారాయణ స్వామి దంపతులపై ప్రత్యేక కథనమిది.*

*– విజయనగరం కంటోన్మెంట్*

విజయనగరం పెద్ద చెరువు గట్టుపై నివసిస్తున్న పాండ్రంకి సత్యవతి, నారాయణ స్వామి దంపతులకు మూగజీవాలంటే వల్లమాలిన ప్రేమ. పస్తులుండేందుకైనా సిద్ధమైపోతారు తప్ప నోరు లేని జీవాల కడుపు నింపకుండా నిద్రపోరు. వాటి ఆకలి తీర్చకపోతే ఏదో కోల్పోయినట్టు కుమిలిపోతారు. నిరుపేద కుటుంబానికి చెందిన సత్యవతికి చిన్నప్పటి నుంచి మూగజీవాలంటే అమితమైన వాత్సల్యం. వాటిని దగ్గరకు తీసుకుని ముద్దాడి ఏదైనా తినిపించి కానీ వెళ్లేది కాదు. పెళ్లయితే ఈ అభిమానాలు పోతాయిలే అని అందరూ అనుకున్నారు. కానీ ఆమె అభిరుచులకు సరిగ్గా సరిపోయే వ్యక్తి భర్త రూపంలో దొరికాడు. భర్త నారాయణ స్వామికి కూడా మూగ జీవులంటే అంతులేని అభిమానం. ఇంకేముంది? అప్పటి నుంచి వారి సంతానంతో పాటు జంతువులు కూడా కుటుంబ సభ్యులైపోయాయి. తమకు కలిగిన ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారునితో పాటు మూగజీవాల ఆలనా పాలనా చూసుకుంటున్నారు.

### ఆరు కూడళ్లకు ఆహారం మోసుకెళ్తూ..

పాండ్రంకి సత్యవతి, నారాయణ స్వామిలు ఏయే కూడళ్లలో ఎన్ని కుక్కలు ఉంటాయో తెలుసుకుంటారు. వాటికి లెక్క ప్రకారం భోజనం వండి పట్టుకెళ్తారు.. విజయనగరంలోని గంట స్తంభం, కోట కూడలి, తోటపాలెం, మయూరి కూడలి, సింగపూర్ సిటీ, బాలాజీ కూడలి వంటి ప్రాంతాలకు ఇంట్లో అన్నం కూరలు కలిపి తీసుకెళ్తారు. ఓ సారి ఉదయం పెడితే మరో రోజు రాత్రి వేళ తీసుకెళ్తారు. సత్యవతిని చూడగానే వెంటనే అవన్నీ తోక ఊపుకొంటూ ఆప్యాయంగా వస్తాయి. అన్నం పెట్టగానే తిని వెళ్లిపోవు. ప్రేమగా సత్యవతి నిమురుతుంటే గారాలు పోతాయి. వాటితో ఆమె కాసేపు గడిపి తిరిగి వెనక్కి వచ్చేస్తుంది.

### రోజూ ఆరు కిలోల అన్నం తయారీ

శునకాలు, పిల్లులకు సత్యవతి రోజుకు 6 కిలోల బియ్యం వండుతుంది. చికెన్ సెంటర్లో తొలగించిన పదార్థాల (కాళ్లు, చర్మం, ఎముకలు) ను కొనుగోలు చేస్తుంది. ఇందుకు ప్రతి నెలా రూ.1500 పైనే వెచ్చిస్తుంది. వాటిని వండి మూగజీవాల ఆకలి తీరుస్తుందా కుటుంబం. ఇంటి వద్ద ఉన్న వాటికి రెండు కిలోలు, ఇతర ప్రాంతాల్లోని జంతువులకు నాలుగు కిలోలు వండి తీసుకెళ్తుంది.



సత్యవతి, నారాయణ స్వామి ఇంట కుక్కలు, పిల్లులు

### కుక్కల వ్యానొస్తే కలవరం

కొన్నాళ్ల క్రితం కుక్కల్ని తీసుకెళ్లే మున్సిపల్ వ్యాను వస్తే చాలు సత్యవతికి దడ పుట్టేది. వాటిని చంపేస్తారేమోనని తీవ్ర ఆవేదన చెందేది. ఆ వాహనం వచ్చి వెళ్లే వరకూ అక్కడే ఉండి తీసుకెళ్లకుండా రక్షించేది. ఒక వేళ ఏ ప్రాంతంలోనైనా ఇలా తీసుకెళ్తే మున్సిపాలిటీ వాహనం వెంటపడి మరీ వాటిని తెచ్చి మళ్లీ ప్రేమను పంచేది. ఓసారి ఇలానే చిన్న పిల్లలున్న కుక్కను మున్సిపాలిటీ వాళ్లు బండిలో పడేసి తీసుకెళ్లిపోయారు. దీంతో పాలు తాగాల్సిన చిన్న కుక్క పిల్లలు అరుస్తుంటే సత్యవతి మనసు ద్రవించిపోయింది. వెంటనే వెళ్లి ఆ తల్లి కుక్కను తీసుకొచ్చి పిల్లల దగ్గరికి చేర్చేవరకూ అన్నం మెతుకు కూడా ముట్టలేదని చెప్పింది. ఇలా రెండుసార్లు జరిగిందని తెలిపింది.

### సుస్తీ చేస్తే తగ్గే వరకూ సపర్యలు

వాటికి సుస్తీ చేస్తే సత్యవతి వెంటనే పశు వైద్యునికి ఫోన్ చేసి చికిత్స చేయిస్తుంది. అవసరమైతే వాటిని తీసుకెళ్లి పరీక్షించి మందులు రాయించి కొనుగోలు చేస్తుంది. వీరి ఇంటికి సమీపంలో పశు వైద్య కేంద్రం ఉండేది. ఇప్పుడు అది రింగు రోడ్డుకు తరలిపోయింది. అయినా అక్కడి వరకూ వెళ్లి మందులు తీసుకొస్తుంది. పశు వైద్యులు కూడా ఈమె అభిమానానికి ఎంతో సంతోషించి ముందుగా సత్యవతి తీసుకొచ్చిన శునకాలకు చికిత్స చేసి పంపిస్తారు. వాటికి నయమైతే ఆమె ఆనందం అంతా ఇంతా కాదు.



మూగజీవాలతో నిత్యం సహవాసం

### రేషన్ బియ్యంతోనే వంట

రేషన్ బియ్యం తినని వారికి కొంత సొమ్ము చెల్లించి సత్యవతి సేకరిస్తుంది. ఇటీవల రేషన్ సరకులను వరుసగా తొలగించడం తెలిసిందే. బియ్యం కూడా ఆపేసి నగదు బదిలీ పథకాన్ని అమలు చేస్తారన్న వార్తలు రావడంతో మూగజీవాల పరిస్థితేమిటని ఆవేదన వ్యక్తం చేస్తోంది.



శునకాలు, పిల్లులకు కొన్న మందులతో సత్యవతి

### కానరాని జాతివైరం

సత్యవతి, నారాయణ స్వామిల ఇంట్లో శునకాలు, పిల్లులు కలిసి మెలసి ఉంటాయి. ఇంట్లో సుమారు 20 కుక్కలు, మరో అయిదారు పిల్లులున్నాయి. ఇవన్నీ కలసి మెలసి ఉంటాయి. దెబ్బలాడుకోవడం కనిపించదు.

### పిల్లలు వారిస్తున్నా..

సత్యవతి, నారాయణస్వామి పిల్లలు ముగ్గురూ వివిధ ఉపాధి పనులు చేసుకుంటున్నారు. వారు ఏదైనా అవసరానికి డబ్బు ఇస్తే శునకాలు, పిల్లులు, కాకులకు ఖర్చు చేస్తుంటారు. ఇంటికొచ్చే వాటికి పెట్టండి.. అన్ని కూడళ్లకూ వెళ్లి తిరుగుతూ ఇబ్బంది పడకండని తల్లిదండ్రుల్ని వారిస్తున్నా మూగజీవాల సేవ మానుకోలేకపోతున్నారు. ఇలా ఎంత కాలం చేస్తారని ప్రశ్నిస్తే ఎంత కాలమైనా చేస్తామని సత్యవతి స్పష్టం చేసింది. ఎవరైనా వందో రెండు వందలో ఇచ్చి శునకాల కోసం ఖర్చు చేయండంటారు. మరికొందరు మీకు దేవుడు కరుణిస్తాడని దీవించి వెళ్లిపోతుంటారు.

### ఎక్కడికెళ్లినా మాతోనే..



శునకాలు, పిల్లులు మా పక్కనే పడుకుంటాయి. తెల్లవారితే చాలు.. వాటితోనే మాకు కాలక్షేపం. మంచినీళ్లకెళ్లినా, మార్కెట్‌కు వెళ్లినా మాతోనే ఉంటాయి. ఇది నిత్య కృత్యమైపోయింది. అదృష్టం కొద్దీ నా భర్త కూడా ఇదే సేవతో ఆనందం పొందుతున్నారు. మూగజీవాలు నోరు తెరిచి ఏమీ అడగలేవు కదా? వాటి ఆకలెవరు తీరుస్తారు? అందుకే మేం మా చేతనైనంత సాయం చేస్తున్నాం.

– పాండ్రంకి సత్యవతి

### నాకూ ఆనందమే ..



మూగజీవాల సేవ దైవసేవతో సమానమని నమ్ముతాం. ఆ విషయంలో మా దంపతులిద్దరిదీ ఒకటే అభిప్రాయం కావడంతో ఎలాంటి విబేధాల్లేవు. ఆమె కన్నా మరో మెట్టు ఎక్కువ సేవ చేయాలనిపిస్తుంది. ఈ జీవితంలో ఇంత కన్నా ఆనందం మరొకటి ఉండదు.

– నారాయణ స్వామి



## మబ్బే మసకేసిందిలే

**హఠాత్తుగా చీకట్లు కమ్ముకుంటాయి. ఆకాశాన్నిండా మేఘాలు అలముకుంటాయి. వాన కురవకుండా ఊరిస్తుంటాయి. కొద్దిరోజులుగా జిల్లాలో ఇదే పరిస్థితి. విజయనగరం పట్టణాన్ని శనివారం కారుమబ్బులు కమ్మేశాయి. మధ్యాహ్నం 12 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మేఘాలు దోబూచులాడాయి.**

**-విజయనగరం అర్బన్**



మబ్బు పట్టిన ఆకాశం

- నేడు లెఫ్ట్ హ్యాండర్స్ డే
  - విలక్షణం.. ఎడమ చేతివాటం
  - సమాజంలో ప్రత్యేక గుర్తింపు
  - ప్రపంచ వ్యాప్తంగా ఎందరో ప్రముఖులు



# లెఫ్ట్.. మాకు 'రైట్'

*నమ్మకమైన మిత్రుడిని కుడిభుజం లాంటి వాడంటారు.. కుడి చేతికున్న ప్రాధాన్యం అలాంటిది. మరి.. మీరెప్పుడైనా ఎడమ చేతితో రాయడానికి ప్రయత్నించారా.. అబ్బే మావల్ల కాదంటున్నారా.. కానీ ఎడమ చేతితో అవలీలగా.. అందంగా రాసేవాళ్లున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎందరో ప్రముఖులు ఎడమ చేతివాటం ఉన్నవారే. ఈ స్వభావం ఉన్నవారి వ్యక్తిత్వం విలక్షణం. ఆలోచన సరళి విభిన్నమని పరిశోధనలు రుజువు చేస్తున్నాయి. అవే వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చి పెడుతున్నాయి.*

*- శృంగవరపుకోట రూరల్*

ప్రపంచ వ్యాప్తంగా చేపట్టిన ఒక సర్వే ప్రకారం నూటికి 10 నుంచి 12శాతం మంది ఎడమచేతి వాటం ఉన్నవారేనని ధ్రువీకరించారు. వీరు ఆలోచించే విధానం, కార్యాచరణ విభిన్నంగా ఉంటుంది. భారత ప్రధాని నరేంద్రమోది, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయ్, అమెరికా మాజీ అధ్యక్షుడు ఒబామా, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అలెగ్జాండర్, జర్మనీ నియంత హిట్లర్, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, బాలీవుడ్ స్టార్ అమితాబచ్చన్, ప్రముఖ వ్యాపారవేత్త రతన్‌టాటా, ప్రముఖ శాస్త్రవేత్తలు న్యూటన్, డార్విన్, ఐన్‌స్టీన్ తదితరులంతా ఎడమ చేతివాటం ఉన్నవారే. ఎడమచేతి వాటం ఉన్నవారు ఒకేసారి ఎక్కువ పనులు చేయగలగటం వారి ప్రత్యేకత. విభిన్న రంగాల్లో వీరు ఎదుగుతున్నట్టు తేలింది. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినప్పుడు కుడిచేతి వాటం వారికన్నా ఎడమచేతి వాటం గల వారు త్వరితగతిన కోలుకుంటారని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. వీరిలో ఎక్కువ మంది అత్యుత్తమ శాస్త్రవేత్తలుగా ఎదుగుతున్న తీరుపై నేటికీ పరిశోధనలు జరుగుతుండటం గమనార్హం. కానీ వీరు తొందరగా దురలవాట్లకు బానిసలవుతారని.. అసహనం, కోపం ప్రదర్శిస్తుంటారని కూడా పరిశోధనల్లో తేలింది. ఏటా ప్రపంచ వ్యాప్తంగా 2500 మందికి పైగా ఎడమచేయి వాటం గల వారు చనిపోతుంటారని ప్రముఖ అంతర్జాతీయ వైద్య జర్నల్స్ స్పష్టం చేశాయి. ఎడమచేయి వాటం గలవారి ఇబ్బందులపై అవగాహన కల్పించేందుకు ఏటా ఆగస్టు 13వ తేదీన 'లెఫ్ట్ హేండర్స్ డే'ను ప్రత్యేకంగా జరుపుకొంటారు. ఎడమ చేతివాటం ఉన్నవారంతా మంగళవారం అదృష్ట దినంగా భావిస్తుంటారు. కానీ కంప్యూటర్ మౌస్, కత్తెర వంటివి కుడిచేత్తో వినియోగించేలా తయారు చేయటంతో వీరు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. వీరిలో 'సినిస్ట్రో ఫోబియో' అనే భయం వెంటాడుతుంటుందని, ఎల్ఆర్ఆర్ ఎం–1 జన్యువు వల్లే ఎడమచేయి వాటానికి కారణమని అంతర్జాతీయ పరిశోధనల్లో తేలింది.

### తెలియకుండా అలవాటైంది

చిన్నప్పటి నుండి తెలియకుండానే ఎడమచేతి వాటం అలవాటైపోయింది. రాయడం మొదలుకుని పనులన్నీ కూడా ఎడమచేత్తోనే చేస్తా. రాయటంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకపోయినా కంప్యూటర్ మౌస్ ఉపయోగించటంలో చాలా ఇబ్బంది పడుతుంటాను. కానీ అనారోగ్య సమస్యలు ఎదురైతే త్వరగా కోలుకోవటం గమనించా.



ఎడమచేతితో నోట్స్ రాస్తున్న సుజన

– డబ్ల్యూ సుజన, పాలిటెక్నిక్ విద్యార్థిని, శృంగవరపుకోట

### బొబ్బిలిలో లెఫ్ట్ హ్యాండర్స్ అసోసియేషన్

బొబ్బిలిలో లెఫ్ట్ హ్యాండర్స్ అసోసియేషన్ ఉంది. దీనిలో సుమారు 50మంది వరకు సభ్యులున్నారు. ఏటా ఆగస్టు 13న వీరు సమావేశమై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. గాయత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.కృష్ణమూర్తి రెండు చేతుల్తో ఒకేసారి రాయగలరు. బ్యాంకింగ్, కామర్స్, స్టేటస్టిక్స్ సబ్జెక్టును పుస్తకాలు చూడకుండా చెప్పగలరు. ఎడమ చేతివాటం ఉన్నవారిలో వ్యాపారి గెంబలి శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బేబినాయన ఉన్నారు.

– బొబ్బిలి రూరల్



టి.కృష్ణమూర్తి



గెంబలి శ్రీనివాసరావు